www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్    సంపుటి : 16   సంచిక : 192  మంగళవారం, ఏప్రిల్ 07, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## జాబిల్లి చెంతకు ఆర్టెమిస్2

భూమి నుంచి రికార్డు దూరంలో

1970లో అపోలో 13 కంటే 2,500 కి.మీ అదనం

10న పసిఫిక్ మహాసముద్రంలో ల్యాండింగ్ అయ్యే అవకాశం : శాస్త్రవేత్తలు



2లో

## తాత్కాలిక కాల్పుల విరమణకు 'నో'

త్వరలో ముసాయిదాపై స్పందిస్తాం : ఇరాన్

హోర్ముజ్‌పై గుత్తాధిపత్య శకం ముగిసిందని స్పష్టీకరణ

ఇరాన్ ఇంటెలిజెన్స్ చీఫ్ మృతి

తాజా భీకర దాడుల్లో 34 మందికి పైగా మరణం

అల్టిమేటంలు, షరతులు, బెదిరింపులు ద్వారా చర్చలు జరపం : ఇరాన్



2లో

## రాష్ట్రపతి వద్దకు అమరావతి బిల్లు

- పరిశీలన అనంతరం సంతకం చేసే అవకాశం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 06 :** రాజధాని అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన మిగతా2లో...

# ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా...

తుమ్మిడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి

ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన

త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు

పర్యాటకంగా, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి

పిప్రిలో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి



**ఆదిలాబాద్,ఏప్రిల్ 06 :** గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి మిగతా2లో...

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

ఆనాటి నేతలు...నేటి మోడీతో మరింత బలోపేతం

47వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్



**అమరావతి,ఏప్రిల్ 06 :** బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మిగతా2లో...



## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

- అమలు దిశగా కీలక అడుగులు వేస్తున్నాం
- పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 06 :** భారతీయ జనతా పార్టీ కీలక ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం, ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా వేగంగా మిగతా2లో...

## హామీలను అమలు చేసిన ఘనత మాది

- పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీలకు కార్యరూపం
- మాకు వ్యక్తిగత ఎజెండా లేదన్న భట్టి విక్రమార్క



**ఆదిలాబాద్,ఏప్రిల్ 06 :** అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఎన్నో హామీలు ఇస్తుంటారని, కొందరు అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాము అలాంటివాళ్లం కాదన్నారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు మిగతా2లో...

## భారతీయ యువత ఉద్యోగాలు సృష్టించే వారుగా ఎదగాలి : కేటీఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 06 :** భారతీయ యువత కేవలం ఉద్యోగాల కోసం వెతికేవారుగా కాకుండా, పారిశ్రామికవేత్తలుగా మారి ఉద్యోగాలను సృష్టించేవారుగా ఎదగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు పిలుపునిచ్చారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన 'ఫైర్‌సైడ్ చాట్'లో ఆయన పాల్గొని ప్రసంగించారు.భారత్ ఆర్థిక గమనం, కృత్రిమ మేధ, వ్యవస్థాపకత, మారుతున్న ఉద్యోగ రంగాలపై తన లోతైన విశ్లేషణలను విద్యార్థులతో పంచుకున్నారు. న్యూయార్క్ నగరంలోని కొలంబియా బిజినెస్ స్కూల్ వార్షిక సదస్సులో ప్రసంగించిన అనంతరం ప్రత్యేక చర్చ గోష్టిలో కేటీఆర్ పాల్గొన్నారు. ఐటీ, పారిశ్రామిక రంగాలు, భారతదేశ ప్రగతి, నిరుద్యోగం, యువత, గెలుపు ఓటముల వంటి అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.గడిచిన దశాబ్ద కాలంలో భారత్ భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని పేర్కొన్నారు. 3జీ, 4జీ, 5జీ వంటి టెలికాం సాంకేతికతలను భారత్ ప్రపంచ దేశాల కంటే ముందుగానే అందిపుచ్చుకుందని గుర్తుచేశారు. అయితే, ఇప్పుడు భారత్ ఒక కీలక దశలో ఉందని, ఇతర దేశాల అభివృద్ధి నమూనాలను యథాతథంగా కాపీ కొట్టే పరిస్థితి లేదని అన్నారు. సొంతంగా, వినూత్నంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.ఏఐ ముప్పు పొంచి ఉంది..ఏఐ ముప్పు పొంచి ఉందని, అప్రమత్తత అవసరమని కేటీఆర్ సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెను మార్పులు తీసుకురాబోతోందని కేటీఆర్ హెచ్చరించారు. ఏఐ వల్ల రాబోయే రోజుల్లో మిలియన్ల కొద్దీ ఉద్యోగాలు ప్రభావితమవుతాయి. ఈ ముప్పు వాస్తవం. చాలా దగ్గరలో ఉంది. ఈ మార్పును తట్టుకోవ డానికి ప్రభుత్వాలు కానీ, సమాజం కానీ ఇంకా సిద్ధంగా లేవని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విప్లవాన్ని తట్టుకోవాలంటే యువత నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము మలచుకోవాలని సూచించారు. తాజాగా ఒరాకిల్ సంస్థ భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించిన అంశాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.హైదరాబాద్ తరహా ఇన్నోవేషన్ హబ్‌లు కావాలి..స్టార్టప్ వ్యవస్థ గురించి మాట్లాడుతూ హైదరాబాద్‌ను ఒక ఉదాహరణగా కేటీఆర్ చూపారు. మిగతా2లో...

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఊరువాడా జెండా ఎగరేసిన పార్టీ శ్రేణులు

రాష్ట్ర కార్యాలయ వేడుకల్లో పాల్గొన్న అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు




2లో

## నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా

- పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్,ఏప్రిల్ 06:** ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేళాలో సోమవారం సాయంత్రం మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి బల్కంపేటలోని నేచర్ క్యూర్ హాస్పిటల్‌లో ఈట్ రైట్ మేళాను నిర్వహించారు. ఈట్ రైట్ మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలతో పలువురు ఫుడ్ వెంటర్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. మి÷-లలెట్లతో తయారు చేసిన ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలెట్స్‌తో తయారు చేసిన ఐస్ క్రీమ్, కాఫీ, తదితర పదార్థాలను మంత్రి రుచి చూసి, తయారీ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. పాలు, పండ్లు, కాయగూరలు, మసాల దినుసులు, చిరుధాన్యాలు, టీ పౌడర్ , పప్పు దినుసుల్లో కల్తీని ఎలా గుర్తించాలో మిగతా2లో...



## తమిళనాడులో తండ్రీ కొడుకుల లాకప్‌డెత్ కేసు

- 9మంది పోలీసులకు మధురై కోర్టు ఉరిశిక్ష ఖరారు

**చెన్నై,ఏప్రిల్ 06 :** లాకప్ డెత్ కేసులో మధురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాధ్యులైన 9మంది పోలీసుకలు ఉరిశిక్ష విధిస్తూ తీర్పుని ఇచ్చింది. తమిళనాడులోని తూతుకుడి జిల్లా సాతాన్‌కుళంకు చెందిన తండ్రీ కుమారుల లాకప్ డెత్ కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తొమ్మిది మంది తమిళనాడు పోలీసులకు మరణశిక్ష విధించింది. 2020 జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన సమయానికి మించి మొబైల్ షాప్ నడిపారన్న ఆరోపణలతో యజమాని జయరాజ్, మిగతా2లో...

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**విజయవాడ,ఏప్రిల్ 06 :** ఏపీ వ్యాప్తంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా పార్టీ శ్రేణులు సంబరాలు చేపట్టారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ వేడుక ల్లో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. పార్టీ పతాకాన్ని ఎగురవేసి ... నాయకులు, కార్యకర్తలకు స్వీట్‌లు తినిపించారు మాధవ్. నేటి నుంచి గ్రామపంచాయతీల్లో బీజేపీ ఆధ్వర్యంలో 'మన ఊరు.. మన జెండా' పేరుతో కార్యక్రమం ప్రారంభంకానుంది. దేశంలో విచ్ఛిన్నకర రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం చేసిందని పీవీఎన్ మాధవ్ తెలిపారు. అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ అనేక రాష్టాల్లో అధికారాన్ని చేపట్టిందన్నారు. పొత్తులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితి నుంచి సంపూర్ణ మద్దతుగా ప్రభుత్వం ఏర్పాటు అయ్యే వరకు బీజేపీ బలపడిందని చెప్పుకొచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక శత్రు దేశాలు దాడి చేసేందుకు కూడా వెనక డుగు వేశాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కుల, మత ఘర్షణలు లేవని తెలిపారు. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' నినాదంతో బీజేపీ అడుగులు వేస్తోం దన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తోందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే బీజేపీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసిందని సీఎం పోస్టు చేశారు. 'భారతీయ జనతా పార్టీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ పార్టీ.. మన సంస్కృతిని, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తూ, సమగ్ర అభివృద్ధి, దేశ సేవ కోసం నిరంతరం కృషి చేస్తోంది. పార్టీ వ్యవస్థాపక నేతల నుంచి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ తన నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో రెట్టింపు వేగంతో పనిచేస్తోన్న ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్.. ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందిస్తూ, సహకార సమాఖ్య స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తోంది. పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో.. దేశ సేవలో బీజేపీ మరిన్ని విజయాలు సాధించాలని, 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా మన ప్రయాణాన్ని మరింత బలోపేతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

## ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా...

(మొదటి పేజీ తరువాయి)

భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశర్వం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ యువత ఉద్యోగాలు సృష్టించే వారుగా ఎదగాలి : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఇంక్యుబేటర్లు, కో-వర్కింగ్ స్పేస్‌లు, మెంటార్ల ప్రోత్సాహం వల్లనే హైదరాబాద్ నుంచి అనేక 'యూనికార్న్' సంస్థలు పుట్టుకొచ్చాయని వివరించారు. దేశంలో వ్యవస్థాపకత పెరగాలంటే కేవలం పథకాలు ఉంటే సరిపోదని, ఒక పటిష్టమైన 'ఎకో సిస్టమ్' అవసరమని అభిప్రాయపడ్డారు.భారతదేశంలో ఉన్న యువ జనాభా ఒక శక్తి అని, అయితే అదే సమయంలో అది ఒక సవాలు అని అభిప్రాయపడ్డారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే కేవలం అవకాశాలు కల్పిస్తే సరిపోదని, సరైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాలు, క్లీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ ద్వారా అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చని అన్నారు.

పెద్దగా కలలు కనండి, చిన్న విజయాలకు ఎప్పుడూ సంతృప్తి చెందకండని పిలుపు నిచ్చారు. జీవితంలో ఓటమికి భయపడవలసిన అవసరం లేదని, వైఫల్యం అనేది గెలుపు దిశగా సాగి ప్రయాణంలో ఒక భాగం మాత్రమే అని స్ఫూర్తిని నింపారు. ఆత్మవిశ్వాసం, పట్టుదల, ధైర్యంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమంలో కొలంబియా యూనివర్సిటీ విద్యార్థులు, మేధావులు, ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేటీఆర్

## నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆహార పదార్థాల్లో జరిగిన కల్తీని ఎలా గుర్తించాలో, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సైంటిస్టులు మంత్రికి వివరించారు. ఆయా పద్ధతులను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారికి అవగాహన కలిగేలా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. ఇప్ప పువ్వుతో లడ్డులు, ఇతర ఆహార పదార్థాలను తయారు చేసి.. సక్సెస్‌ఫుల్‌గా బిజినెస్ రన్ చేస్తున్న మహిళా సంఘం సభ్యురాలిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. స్టాళ్ల సందర్శన అనంతరం జరిగిన సభలో స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు మంత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ, ఆహార నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న పలు హోటళ్లు, రెస్టారెంట్ల ప్రతినిధులకు హైజీన్ సర్టిఫికెట్లను మంత్రి అందజేశారు. ఫుడ్ సేఫ్టీ - న్యూట్రీషియస్ ఫుడ్ ట్రైనింగ్‌లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏం తినాలో, ఎంత తినాలో తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, మనం తింటున్న ఆహార నాణ్యత గురించి తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం అని పేర్కొన్నారు. 'మంచి ఆహారపు అలవాట్ల గురించి, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల గురించి తెలుసుకోవడానికి ఈట్ రైట్ మేళా వంటి కార్యక్రమాలు ఇందుకు ఎంతో దోహదపడుతాయి. ఆరోగ్యం బాగున్నప్పుడే, జీవితం ఆనందంగా ఉంటుందన్న విషయాన్ని బిజీ లైఫ్‌లో పడి మనం మర్చిపోతున్నాం. డబ్బు, ఉద్యోగం, సౌకర్యాలు అన్నీ ఉన్నా? ఆరోగ్యం లేకపోతే వాటికి విలువ ఉండదు. ఇటీవలి కాలంలో మన ఆహారపు అలవాట్లు మారిపోయాయి. బయట ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగం పెరిగింది. దీంతో పాటు, శారీరక శ్రమ, ఫిజికల్ యాక్టివిటీ తగ్గిపోయింది. ఇది ఆందోళన కలిగించే విషయం. రోజూ కనీసం 30 నిమిషాలైనా వ్యాయామం చేయడం చాలా అవసరం. వాకింగ్, యోగా, గేమ్స్... ఏదైనా ఒకటి మన నిత్య జీవితంలో భాగం కావాలి. శరీరం కదిలితేనే ఆరోగ్యం బాగుంటుంది. శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు.. మానసిక ప్రశాంతత కూడా అంతే ముఖ్యమైనది.ఈ పరిస్థితుల్లో, 'ఈట్ రైట్' అనే భావన చాలా కీలకం. మనము తినే ఆహారమే, మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది కాబట్టి, ఏం తినాలో, ఎక్కడ తినాలో ప్రజలు తెలుసుకోవాలి. వీలైనంత వరకూ ఇంట్లో వండిన ఆహార పదార్థాలనే తినడం మంచిది. ఆహారంతో పాటు ప్రతిరోజు వ్యాయామం చేయాలి, మనసుకు ప్రశాంతత కలిగించే జీవనశైలిని అలవరచుకోవాలి. ఆహార కల్తీ జరుగుతున్నట్టు మీ దృష్టికి వస్తే, వెంటనే పోలీసులకు లేదా ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేదా ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇవ్వండి. తక్షణమే కఠిన చర్యలు తీసుకునే బాధ్యత మాది.' అని మంత్రి ప్రజలకు సూచించారు.

## హామీలను అమలు చేసిన ఘనత మాది

(మొదటి పేజీ తరువాయి)



పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు. పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీల అమలుపై జీవోలు జారీ చేశాం. ఇవాళే రూ.1,238 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశాం. ఒకే విడతలో రుణమాఫీ చేసి రూ.22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం. ఇన్ని పథకాలు, హామీలు ఎలా అమలు చేయగలుగు తున్నారని ఇతర రాష్ట్రాల నేతలు అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో పుట్టడం అదృష్టంగా ప్రజలు భావించే పరిస్థితులు ఉండాలని భావించాం. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ.5 లక్షలతో ఇందిరమ్మ బీమా పథకం తీసుకొచ్చాం. రైతు కుటుంబాల నుంచి వచ్చిన మాకు పేదల కష్టాలు, అవసరాలు తెలుసు. ప్రజల సంక్షేమం తప్ప.. మాకెవరికీ వ్యక్తిగత ప్రయోజనాలు లేవని భట్టి విక్రమార్క అన్నారు.

## జాబిల్లి చెంతకు ఆర్టెమిస్2

**న్యూయార్క్ ,ఏప్రిల్ 06 :**అమెరికా అంతరిక్ష సంస్థ-నాసా చేపట్టిన ఆర్టెమిస్-2 యాత్ర కీలక దశలోకి చేరింది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములు చంద్రుడి గురుత్వాకర్షణ పరిధిలోకి ప్రవేశించారు. వారిని తీసుకెళ్లిన ఒరాయన్ వ్యోమనౌక.. 4,06,773కి.మీ దూరం ప్రయాణించి అత్యంత సుదూర మానవ అంతరిక్ష యాత్రగా రికార్డు సృష్టించింది. 1970లో అపోలో 13 ప్రయాణించిన దూరం కంటే ఇది 2,500 కి.మీ అదనం కావడం గమనార్హం.ఈ క్రమంలోనే 'లూనార్ ఫ్లైబై' దశ చోటుచేసుకోనుంది. ఆ విన్యాసంతో ఒరాయన్.. చందమామను దాటి 6,400 కిలోమీటర్లు దూరం వెళుతుంది. ఈ క్రమంలో.. మనకు ఎప్పుడూ కనిపించని చంద్రుడి రెండో పార్శ్వాన్ని వ్యోమగాములు క్లిక్ మనిపిస్తారు. చంద్రుడి చుట్టూ ప్రయాణం పూర్తి చేశాక ఈ వ్యోమనౌక భూమి వైపు మళ్లుతుంది. ఈ నెల 10న పసిఫిక్ మహాసముద్రంలో ల్యాండింగ్ ఉండొచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు.

## తాత్కాలిక కాల్పుల విరమణకు 'నో'

**టెహ్రాన్,ఏప్రిల్ 06 :**పశ్చిమాసియాలో దాదాపు నలభై రోజులుగా కొనసాగుతున్న యుద్ధాన్ని తాత్కాలికంగా విరమించేందుకు ఇరాన్ సుముఖంగా లేదని ఓ సీనియర్ ఇరాన్ అధికారి తెలిపారు. కాల్పుల విరమణకు సంబంధించిన ముసాయిదా ప్రణాళిక ఇరాన్‌కు అందిందని ఆయన సోమవారం వెల్లడించారు. తాత్కాలిక కాల్పుల విరమణకు ప్రతిగా హోర్ముజ్‌ను తిరిగి తెరిచే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. శాశ్వతంగా కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికా సంసిద్ధంగా లేదని ఇరాన్ భావిస్తోందని అన్నారు. కాగా రెండంచెల ముసాయిదా ప్రణాళికను పాకిస్తాన్ గత రాత్రి ఇరుపక్షాలకు అందజేసింది. ముందుగా తక్షణమే కాల్పుల విరమణను ప్రకటించి, ఆ తర్వాత సమగ్ర ఒపందాన్ని కుదుర్చుకోవాలని ఆ ముసాయిదా పేర్కొంది. మధ్యవర్తుల ద్వారా ఇటీవల తమకు అందిన కాల్పుల విరమణ ప్రతిపాదనలపై ఇరాన్ తన వైఖరిని తెలియజేసిందని, అల్టిమేటంలు, షరతులు, బెదిరింపులు ద్వారా చర్చలు జరగవని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘె స్పష్టం చేశారు. ఓ పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలు కొన్ని ఉన్నాయని, వాటిని ఇప్పటికే మధ్యవర్తుల ద్వారా తెలియజేశామని అన్నారు. అయితే ఇవి మితిమీరి ఉన్నాయంటూ అమెరికా పంపిన 15పాయింట్ల ప్రణాళికను ఇరాన్ ఇప్పటికే తిరస్కరించిందని తెలిపారు. చట్టబద్ధమైన తమ డిమాండ్లను స్పష్టంగా వివరించడంలో ఇరాన్ వెనుకాడబోదని అన్నారు. ఆ విధంగా చేయడాన్ని రాజీ సంకేతంగా భాష్యం చెప్పరాదని అన్నారు. దానికన్నా తమ వైఖరులను నిర్వచించడంలో తమ విశ్వాసాన్ని వ్యక్తీకరించడంగా చూడాలని తెలిపారు. త్వరలో మా స్పందనలు తెలియపరుస్తాం, వివరాలు వెల్లడిస్తామని ఆయన ప్రకటించారు. కాల్పుల విర మణ ప్రణాళికపై ఇరాన్ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పైవిధంగా చెప్పారు. కాగా అమెరికా నుంచి ఎలాంటి స్పందన వెలువడలేదు.పాకిస్తాన్‌విదేశాంగకార్యాలయ ప్రతినిధితాహిర్ అంద్రబి వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

## రాష్ట్రపతి వద్దకు అమరావతి బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

చట్ట సవరణ బిల్లు-2026.. సోమవారం రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. లోక్ సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ఆమోదం తెలపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టరూపం దాల్చనుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లుకు పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. సుమారు ఐదు గంటల పాటు లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లుపై చర్చలు జరిగాయి. ఎలాంటి సవరణలు లేకుండానే బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ఉభయ సభల ఆమోదం తర్వాత లోక్‌సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపింది. ఇవాళ రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. రాజ్యగ నిబంధనల ప్రకారం న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం రాష్ట్రపతి సంతకం చేయనున్నారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత హిందీ, ఆంగ్ల భాషల్లో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది.

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)


అడుగులు పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని, సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని పేర్కొన్నారు. భాజపా 47 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశాన్ని 1994లోనే భారతీయ జనతా పార్టీ లేవనెత్తిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు జరిగే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు వంటి ఎన్నో అణచివేతలను భాజపా కార్యకర్తలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.

## తమిళనాడులో తండ్రీ కొడుకుల లాకప్‌డెత్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన కుమారుడు బెనిక్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కస్టడీలో ఉన్న వారిని తీవ్రంగా హింసించడంతో ఇద్దరూ చనిపోయారు. ఈ ఘటనకు పాల్పడిన తొమ్మిది మంది పోలీసులపై ఉన్నతాధి కారులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. కొవిడ్ కారణంగా 2020లో దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన విషయం తెలిసిందే. అదే ఏడాది జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన దానికంటే ఎక్కువ సేపు మొబైల్ షాప్ తెరిచి ఉంచినందుకు స్థానిక వ్యాపారి జయరాజ్, అతడి కుమారుడు బెనిక్స్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరినీ సత్తాన్‌కులం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి.. ఆ తర్వాత జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. జూన్ 23న కొన్ని గంటల వ్యవధిలో ఇద్దరూ మరణించారు. పోలీసులు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టి హింసించడం వల్లే వారు చనిపోయారని కుటుంబసభ్యులు ఆరోపించారు. దీంతో ఆ సమయంలో డ్యూటీలో పోలీసులను సీబీఐ అధికారులు అరెస్టు చేసి, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో తండ్రీ కుమారులపై పోలీసులు మోపిన అభియోగాలు కూడా అబద్ధమని తేలింది. ఈ కేసులో ఒక మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం కీలకంగా మారింది. తండ్రీకొడుకులపై రాత్రంతా దాడి జరిగిందని.. స్టేషన్‌లోని బల్లలు, లాఠీలపై రక్తపు మరకలు ఉన్నాయని ఆమె వెల్లడించింది. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు సీసీటీవీ రికార్డింగ్‌లు ప్రతిరోజూ ఆటోమేటిక్‌గా డిలీట్ అయ్యేలా పోలీసులు సెట్ చేసినట్లు అధికారులు గుర్తించారు. పోలీసులు పెట్టిన హింస వల్లే తండ్రీకుమారులు మరణించినట్లు ధ్రువీకరించారు.

## 55 లక్షల రూపాయలతో సైడ్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన సర్పంచ్ సుగుణ స్వామి.



**వెంకటాపూర్ (రామప్ప)ఏప్రిల్ 06(పీపుల్స్ న్యూస్ )** మండల కేంద్రంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలమేరకు 55 లక్షలతో సిసి సైడ్ డ్రైనేజ్ పనులు సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించినారు. సందర్భంగా సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ వర్షాకాలంలో సైడ్ డ్రైనేజ్ లేక వర్షపు నీరు ఇంట్లోకి వస్తున్నాయని మంత్రి కి తెలియ పరచడంతో వెంటనే స్పందించి మంజూరు చేసిన పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క కి ఊరి ప్రజలతరుపున సర్పంచ్ ధన్యవాదాలు తెలియజేశారు. వెను వెంటనే సైడ్ కాలువలు పూర్తి చేసి గ్రామానికి ఇంక కావలిసిన సదుపాయాలు కల్పిస్తానని సర్పంచ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామప్ప చైర్మన్ ఐలయ్య,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు కోటి ఉప సర్పంచ్ రాజు గ్రామకమిటీ అధ్యక్షుడు శ్రీను,జంగిలి రవి,వార్డ్ మెంబర్ నల్ల కోటి ,బొంతల సుజాత,అన్నబోయిన లావణ్య శ్రవణ్ ,ప్రమోద్ యూత్ నాయకులు జాకీర్ చికుర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆహార భద్రతలో రాజీ పడొద్దు

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.**




**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06( పీపుల్స్ న్యూస్)**ప్రజలందరూ ఆహార భద్రత నాణ్యత విషయంలో రాజీ పడవద్దని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలలో ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే పై జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ఆహార భద్రత విషయంలో రాజీ పడకూడదని నాణ్యమైన ఆహారం ద్వారానే మెరుగైన ఆరోగ్యం సాధ్యపడుతుందని పేర్కొన్నారు.ఆహార ముడి పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా గడువు తేదీ ప్యాకింగ్ తయారీ తేదీ క్షుణ్ణంగా పరిశీలించాలని గడువు తీరిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని సూచించారు.పాఠశాలలో, వసతి గృహాలలో విద్యార్థులకు అందించే భోజనం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తాజా కూరగాయలను మాత్రమే ఉపయోగించాలని వంట చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ స్వీట్ హౌస్ నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ వేణుగోపాలరావు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ జోనల్ ఆఫీసర్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి జనార్ధన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీపీ బాధితులకు ఇక రోజూ మాత్రలు అవసరం లేదు, రెండే ఇంజెక్షన్లతో చెక్..!!



హైబీపీ. ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా వేధిస్తున్న సమస్య. అధిక రక్తపోటు ఇప్పుడు పెద్ద సమస్యగా మారుతోంది. అధిక రక్తపోటు కారణంగా గుండె పోట్లు, బ్రెయిన్ స్ట్రోక్ తో పాటుగా అనేక ప్రాణాంతక సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. అధిక రక్త పోటు ఉన్నవారికి చికిత్స.. నిరంతరం మందులు అవసరం. వైద్యుల సూచన మేరకు మందులను క్రమం తప్పకుండా వినియోగించాల్సి ఉంటుంది. అయితే, జీవనశైలిలో కొన్ని మార్పులతోనూ బీపీ నియంత్రణలో ఉంచుకోవచ్చు. కాగా.. ఇప్పుడు మందు మందులు నిరంతరం వాడే వారి కోసం ఏడాదికి రెండు ఇంజెక్షన్లతో బీపీ నియంత్రించే అవకాశం అందుబాటులోకి వచ్చింది.అధిక రక్తపోటు ఉన్నవారికి నిరంతరం బీపీ చెక్ చేసుకోవటం అవసరం. బీపీ స్థాయిలకు గుర్తించి అందుకు అనుగుణంగా వైద్యులు వారికి మందులు సూచిస్తారు. అదే సమయంలో జీవనశైలిలో నూ మార్పులు అవసరం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, మరియు ఒత్తిడిని తగ్గించుకోవడం వంటివి బీపీని కంట్రోల్ చేసుకోవడానికి సహక రిస్తుంది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు కొవ్వు తక్కువగా ఉండే ప్రోటీన్లు పుష్క లంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. బీపీ తగ్గాలంటే ఉప్పు వాడకం తగ్గించడం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే ఎక్కువ సోడియం వల్ల రక్తపోటు పెరిగే అవకాశం ఉంటుంది. అధిక రక్తపోటును కంట్రోల్లో ఉంచుకోవాలంటే ఒత్తిడిని కూడా తగ్గించుకోవాలి. ఒత్తిడిని తగ్గించుకోవడా నికి ధ్యానం, యోగా లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయాలి. అదే సమయంలో వైద్యులు సూచించిన విధంగా నిరంతరం మందులు క్రమం తప్పకుండా వాడాలి.

# గవరస్ ప్రీమియర్ లీగ్ ఘనంగా ముగింపు వేడుకలు

**-- క్రీడలు యువతను సానుకూల దిశలో నడిపిస్తాయి -- డా. సత్యం శ్రీరంగం**



**బాలానగర్ ఏప్రిల్ 07 ( పీపుల్స్ న్యూస్):**గవర సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గవరస్ ప్రీమియర్ లీగ్ (జీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఆదివారం సాయంత్రం లొయోల కాలేజ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా నిర్వహించారు. క్రీడాభిమానుల హర్షధ్వానాల మధ్య విజేత జట్లకు ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విజేత జట్లకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "క్రీడలు క్రమశిక్షణను, ఐక్యతను, పోటీ తత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. నేటి యువత పెడదారి పట్టకుండా క్రీడలపై ఆసక్తి పెంపొందించుకో వాలని పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం, క్రీడాస్ఫూర్తి కూడా పెరుగుతాయని చెప్పారు. విద్యార్థి దశ నుంచే క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, రాష్ట్ర బడ్జెట్‌లో క్రీడలకు నిధులు కేటాయిస్తున్నా రని తెలిపారు. యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి కీర్తి తేవాలని పిలుపునిచ్చారు. ఈ టోర్నమెంట్‌లో రెడ్ ఛార్జర్స్, గోల్డెన్ నైట్స్, బ్లూ వారియర్స్, టైటాన్స్ జట్లు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నాయి. ఈకార్యక్రమంలో రామకృష్ణ, బుద్ధ రమణ బాబు, శశిధర్, రామ్ కుమార్, ఆదివిష్ణు తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు రాజేష్, సత్యనారాయణ, బాలాజీ సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగింపులో ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు భాగం కావాలని డా. సత్యం శ్రీరంగం విజ్ఞప్తి చేశారు.

# ప్రజల ఆరోగ్యానికి అత్యవసరం -- ప్రభుత్వ దవాఖాన ప్రారంభంపై సీపీఐ ఆందోళన

**-- దవాఖాన ఆలస్యం ఎందుకు? వెంటనే ప్రారంభించాలి**
**-- సీపీఐ నేత మండల కార్యదర్శి జి. కృష్ణ డిమాండ్**



**బాలానగర్ ఏప్రిల్ 07 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్ పల్లి మండలం ప్రశాంతినగర్‌లో ప్రభుత్వ దవాఖాన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. సీపీఐ పార్టీ నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రశాంతినగర్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి. కృష్ణ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఘనంగా శంఖుస్థాపన చేసిన ఈ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని కృష్ణ విమర్శించారు. ఈ విషయమై ఇప్పటికే మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌కు సీపీఐ పార్టీ తరపున వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ సంబంధించిన అధికారుల నుండి ఎలాంటి పురోగతి కనిపించకపోవడం బాధాకరమన్నారు. ప్రశాంత్ నగర్ డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతంలో పెరుగు తున్న జనాభా, సమీప కాలనీల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలు, పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ఈ ఆసుపత్రి అత్యవసరమని ఆయన వివరించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చి ఇప్పటికైనా స్పందించి ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ కృష్ణ చేశారు. ఈ కార్యక్రమంలో కె. మనోచారి, గంగన్న, రాములు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ పేరిట జరుగుతున్న పోర్టల్ యాప్ దోపిడీని అరికట్టాలి

**-- సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎ. అశోక్**




**బాలానగర్ ఏప్రిల్ 07 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని వై జంక్షన్ వద్ద ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్ల ఆధ్వర్యంలో సీఐటీయూ పిలుపు మేరకు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పోర్టల్ యాప్‌ల దోపిడీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఏ. అశోక్ మాట్లాడుతూ కార్మికులపై జరుగు తున్న అన్యాయాన్ని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రూపాయల ఆదాయంలోనే దాదాపు 19 రూపాయలను కమిషన్ పేరిట పోర్టల్ యాప్‌లు దోచుకుంటు న్నాయని, ఇది కార్మికులపై భారంగా మారిందని అన్నారు. ఈ దోపిడీని వెంటనే నిలిపివేయా లని, తెలంగాణ రాష్ట్రంలో ఈ పోర్టల్ యాప్‌లను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ యాప్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం స్వతహాగా ఒక యాప్ ను ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు ఈఎంఐలతో వాహనాలు కొనుగోలు చేసి, పెరుగుతున్న డీజిల్ ధరలతో ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని పేర్కొన్నారు. జీవన వ్యయం రోజురోజుకూ పెరుగుతుం డగా, ప్రైవేట్ పాఠశాలల ఫీజులు, వైద్య ఖర్చులు భరించలేనం తగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక కష్టాలు పడుతూ వాహనాలు నడుపుతున్న కార్మికులను పోర్టల్ యాప్‌లు నట్టేట దోపిడీ చేస్తున్నాయి. కార్మికుల హక్కుల కోసం నిరంతరం సీఐటీయూ ఎప్పుడూ ఎర్రజెండాతో ముందుంటుందని, అవసం మైతే పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్‌తో పాటు కార్మికులు కనకయ్య, శ్రీశైలం, నవీన్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య డిమాండ్లు:పోర్టల్ యాప్‌ల అధిక కమిషన్‌లను తక్షణమే రద్దు చేయాలి కార్మికులకు రక్షణగా ప్రభుత్వం స్వంత యాప్‌ను ప్రారంభించాలి ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల ఆర్థిక సమస్యలకు పరిష్కారం చూపాలి

# పేదల బియ్యంపై మాఫియా కన్ను

**-మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ**
**-బంగారు చాయిస్ గా భావిస్తున్న అక్రమార్కులు**
**-జయశంకర్ భూపాలపల్లి ములుగు జిల్లాలో గొలుసు దందా**
**-దందాలో కీలకపాత్ర పోషిస్తున్న రేషన్ డీలర్లు**
**-పంపిణీ-కొనుగోలు డబుల్ ప్లే చేస్తున్న డీలర్లు**
**- తనిఖీలకు, చర్యలకు మంగళం పాడిన అధికారులు**

**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 (పీపుల్స్ న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి ములుగు జిల్లాలో పేదల కోసం పంపిణీ చేయాల్సిన రేషన్ సన్నబియ్యం భారీగా అక్రమ దందాకు గురవుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మూడు నెలల కోటా ఏకకాలంలో వేలకోట్ల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా కావడం మాఫియాకు బంగారు అవకాశంగా మారిందని సమాచారం. గ్రామ స్థాయి నుంచి మిల్లులు, గోదాముల వరకు విస్తరించిన గొలుసు దందాలో రేషన్ డీలర్లే కీలక పాత్ర పోషిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఒకవైపు బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ..మరోవైపు అదే బియ్యాన్ని తిరిగి కొనుగోలు చేసి, బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొంత కాలం క్రితం భారీగా పట్టుబడిన సంఘటనలు ఉన్నప్పటికీ అక్రమ రవాణా తగ్గకపోవడం అధికారుల వైఫల్యాన్ని సూచిస్తుంది. తనిఖీలు, చర్యలు సడలించడంతో దందా మరింత వ్యవస్థీకృతంగా కొనసాగుతుం దని తెలుస్తుంది. భారీ సరఫరా నేపథ్యంలో పర్యవేక్షణలో చిన్న లోపం కూడా పెద్ద అక్రమాలకు దారితీస్తుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. కట్టుదిట్టమైన నిఘా, కఠిన చర్యలు లేకపోతే పేదల బియ్యం మాఫియా చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పేదల కోసం అందించాల్సిన రేషన్ సన్న బియ్యం మూడు నెలల కోటా ఏప్రిల్ 1నుంచి ఒకేసారి పంపిణీ ప్రారంభం కావడంతో అక్రమ దందాకు మరింత బలమైన ఆయుధంగా మారిందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఒక్కసారిగా మార్కెట్లోకి చేరిన వేల టన్నుల పీడీఎస్ బియ్యంపై మాఫియా ముందుగానే కన్నేసి పక్కా ప్రణాళికలతో సేకరణకు దిగినట్లు విశ్వసనీయంగా తెలిసింది. జయశంకర్ భూపాలపల్లి ములుగు జిల్లాలోని అన్ని మండలాలలో గల రేషన్ షాపుల ద్వారా వేల కోట్ల టన్నుల బియ్యం ఒకేసారి సరఫరా అవుతుండడంతో ఈ భారీ పరిమాణాన్ని అక్రమ దందాకు మలుచుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు సమాచారం. సరఫరా పూర్తి స్థాయిలో ముగియకముందే పరిస్థితులను అంచనా వేసిన వర్గాలు ఈసారి పెద్ద ఎత్తున నిల్వలు సృష్టించి దశలవారీగా మళ్లింపు దందాను విస్తరించేందుకు వ్యూహాలు సిద్ధం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో పలుమార్లు పట్టుబడినా మారని అదే వర్గాలు ఇప్పుడు మరింత అప్రమత్తంగా, మరింత వ్యవస్థీకృతంగా "వడ్డీపై వడ్డీ" లా అక్రమాలను రెట్టింపు చేసుకునే దిశగా కదులుతున్నట్లు సమాచారం. ఈ పరిణామాల మధ్య జిల్లా వ్యాప్తంగా అక్రమ దందా మరింత కట్టుదిట్టమైన ప్రణాళికతో కొనసాగుతున్నట్లు సమాచారం.

**-బియ్యం గొలుసు దందా**

గ్రామాల స్థాయి నుంచి మొదలైన రేషన్ సన్న బియ్యం అక్రమ దందా మిల్లులు, గోదాములు, బ్లాక్ మార్కెట్ వరకూ పక్కా గొలుసుగా విస్తరించినట్లు ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. లబ్ధిదారుల వద్దకు చేరిన బియ్యం కూడా ఎక్కువసేపు నిల్వ లేకుండా మధ్యవర్తుల ద్వారా పెద్ద మొత్తాల్లో సమీకరించి రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా తరలింపులు జరుగుతున్నాయ న్న సమాచారం వెలుగులోకి వస్తుంది. గతంలో అక్రమాల కారణంగా సీజ్ చేసిన మిల్లులే ఇప్పుడు మళ్లీ రహస్య నిల్వ కేంద్రాలుగా మారడం, ఒకచోట పట్టుపడితే వెంటనే మరో మిల్లుతో దందాలు కొనసాగించడం ఇది యాదృచ్ఛికం కాదని పూర్తిస్థాయి నెట్వర్క్ పనిచేస్తుందన్న అనుమానాలు బలపడుతు న్నాయి. ఇటీవల కాలంలో వేలకొద్దీ క్వింటాళ్లకు పైగా రేషన్ బియ్యం పట్టుబడినా అక్రమ రవాణా ఏమాత్రం తగ్గకపోవడం పరిస్థితి తీవ్రతను బహిర్గతం చేస్తోంది. ముఖ్యంగా ఈ మొత్తం వ్యవహారంలో రేషన్ డీలర్ల పాత్ర అత్యంత కీలకంగా ఉన్నట్లు సమాచారం బయటపడుతుంది. పంపిణీ బాధ్యత ఉన్నవారే లబ్ధిదారుల నుంచి తిరిగి బియ్యం కొనుగోలు చేస్తున్న ఘటనలు, ఒక చేత్తో బియ్యం పంపిణీ చేస్తూ..మరో చేత్తో అదే బియ్యాన్ని సేకరించే ద్వంద్వ వ్యవస్థ బహిరంగంగానే నడుస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాకు ఒకేసారి వేలకోట్ల మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం మార్కెట్లోకి రావడం అక్రమ దందాకు పెద్ద ఎత్తున అవకాశంగా మారినట్లు తెలుస్తోంది. ఇంత భారీ పరిమాణంలో బియ్యం ఒకేసారి వ్యవస్థలోకి ప్రవేశించిన సమయంలో పర్యవేక్షణలో చిన్న లోపేమే జరిగినా అది భారీ స్థాయి అక్రమాలకు తలుపులు తెరుస్తుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పెద్ద మొత్తంలో బియ్యం సేకరణకు దళారులు మౌనంగా కదలికలు ప్రారంభించినట్లు సమాచారం రావడం పరిస్థితిని మరింత తీవ్రమైందిగా చూపిస్తుంది. నియంత్రణ యంత్రంగా వైఫల్యం, తనిఖీల సడలింపు, చర్యల లోపం అన్ని కలిసి అక్రమాలకు అడ్డుకట్ట వేయలేని పరిస్థితిని తీసుకొచ్చినట్లు స్పష్టమవుతుంది. కట్టుదిట్టమైన నిఘా, నిరంతర తనిఖీలు లేకపోతే మూడు నెలల బియ్యం పంపిణీ పేదల అవసరాన్ని తీరుస్తుందా లేక మాఫియాకు మళ్ళీ బంగారు అవకాశమవుతుందా అన్న సందేహాలు జయశంకర్ భూపాలపల్లి ములుగు జిల్లాలో గట్టిగా వినిపిస్తున్నాయి.

మంగళవారం, ఏప్రిల్ 07, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 4

# ఏప్రిల్ నెలాఖరులోగా 10 వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఇందిరమ్మ ఇళ్లపై మిషన్ మోడ్‌లో పని చేయాలి

**ఖమ్మం/ఏప్రిల్ 06/(పీపుల్స్ న్యూస్ ):**జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, జిల్లాలో మొత్తం 16 వేల 495 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఫీల్డ్ విజిట్స్‌లో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లపై సరైన దృష్టి లేదని, పనుల పురోగతి తక్కువగా ఉందని గమనించామని తెలిపారు. ప్రజావాణిలో గృహాలపై ఎక్కువ సంఖ్యలో వినతులు రావడం మండలాల్లో పనితీరును సూచిస్తోందని అన్నారు. ఇసుక సమస్య కూడా ప్రస్తుతం పరిష్కారమైందని, ఇక పనుల పురోగతి గణనీయంగా పెరగాలని ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో 9 వేల 217 ఇళ్లు స్లాబ్ దశలో ఉండగా, సుమారు 2 వేల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులోగా కనీసం 8 వేలు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లను పూర్తిచేసి, మొత్తం 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాలు నిర్వహించడం



తక్షణ లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు.అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరులోగా 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాల లక్ష్యాన్ని సాధించేందుకు వారాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఏప్రిల్ 10, 17, 24, 30 తేదీలను సమీక్ష రోజులుగా నిర్ణయించి వారం, వారం జరిగిన పురోగతిని సమీక్షిస్తామని, బిల్లుల చెల్లింపుల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమన్వయంతో మిషన్ మోడ్‌లో పని చేయాలని సూచించారు.గుడిసెల రహిత తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, జిల్లాలో గుడిసెలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా గుడిసెల గుర్తింపు సర్వేను థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చేస్తామని, తప్పులు ఉంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు గుడిసెలపై సరైన సమాచారం వెంటనే సేకరించాలని ఆదేశించారు.గుడిసెలలో నివసిస్తున్న వారిని, టార్పాలిన్ కవర్ల క్రింద నివసించే వారిని, హోమ్ లెస్ వారిని గుర్తించాలని సూచించారు. ఈ సర్వే ఖచ్చితంగా నిర్వహించి 2 రోజుల్లోపు తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గుడిసెల గుర్తింపు అనంతరం, మొదటి దశలో ఇళ్లు నిర్మించని లబ్ధిదారుల వద్ద మిగిలిన ఇళ్లను గుడిసెలలో నివసించే వారికి కేటాయించా లని సూచించారు.జిల్లాలో సుమారు 1,943 గృహాలు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని పేర్కొన్న జిల్లా కలెక్టర్, అందులో 252 గృహాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద లబ్ధిదారులు ప్రారంభించ లేకపోయారని, మొదటి దశలో గృహాలు మంజూరై కూడా ఆర్థిక సమస్యల వల్ల పనులు ప్రారంభించ లేకపోయిన 252 గుడిసెల లబ్ధిదారుల ఇళ్లను ఒక వారం లోపు వెంటనే ప్రారంభించాల న్నారు. ఇందు కోసం రుణాలను మంజూరు చేసి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పిడీ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌పై అసత్యాలు ప్రచారం.. బండి సంజయ్‌పై వీరేశం ఫైర్



**హైదరాబాద్, ఏప్రిల్ 6:** కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై ప్రభుత్వ విప్ వేముల వీరేశం( తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సోమవా రం మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజ య్‌కు పని చేయడం చేతకాకపోతే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో(కలిసి పని చేయాలని హితవుపలికారు. సీఎం రేవంత్‌పై బండి సంజ య్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగు తుందని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. దక్షిణాది నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్.. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగనివ్వమని చెప్పకుండా.. సీఎంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.దేశభక్తి తనకే ఉన్నట్లు బండి సంజయ్ మాట్లాడుతు న్నారని ప్రభుత్వ విప్ వ్యాఖ్యలు చేశారు. దేశం కోసం త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. గాంధీ కుటుంబం దేశం కోసం రక్తాన్ని ధారపోసిందన్నారు. అలాంటి చరిత్ర ఉన్న పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ అని వెల్లడించారు. పునర్విభజనలో దక్షిణాది రాష్ట్ర లకు నష్టం జరుగుతుందని ప్రజల తరఫున సీఎం రేవంత్ మాట్లాడుతున్నారని ఆయన చెప్పారు. సీఎం మాటలకు బీజేపీ నాయకులు భయపడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన బండి సంజయ్.. అవాకులు చెవాకులు మాట్లాడొద్దని ప్రభుత్వ విప్ వేముల వీరేశం హెచ్చరించారూట్లాడొద్దని ప్రభుత్వ విప్ వేముల వీరేశం హెచ్చరించారు..

# బంజారా నాయకులతో కల్వకుంట్ల కవిత భేటీ.. మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి



**హైదరాబాద్:** ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా నేడు (సోమవారం) బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాదపూర్వకంగా వారితో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పా టు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించా లనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వాని స్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

# జగిత్యాల కలెక్టరేట్‌కు గంగవ్వ రైతుల కోసం పోరాటం, కలెక్టర్‌కు వినతిపత్రం

**జగిత్యాల :**బిగ్ బాస్ ఫేం, మై విలేజ్ షో ద్వారా తెలుగు ప్రజలకు దగ్గరైన గంగవ్వ జగిత్యాల కలెక్టరేట్‌కు వెళ్లారు. నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సమస్య పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తన స్వగ్రా మమైన మల్యాల మండలం లంబాడిపల్లెలో ఐకేపీ కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని గ్రామస్తులతో కలిసి సోమవాం ం ప్రజావాణిలో కలెక్టర్ కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తమ ఊరిలో వడ్ల కొనుగోలు కేంద్రం లేకపోవడంతో పండించిన పంటను ఎక్కడ పోయాలో తెలియక రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత స్థలం లేక పంట సమయంలో వేరు వేరు ప్రాంతాల్లో తాత్కాలికంగా కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటున్నామని వెల్లడించారు.దీనివల్ల ధాన్యం సేకరణలో గందరగోళం ఏర్పడడమే



కాకుండా సౌకర్యాలు కూడా లేకుండా తనతోపా టు తోటి రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటయితే రైతు సమస్యలు తీరుతాయని అన్నారు. తమకు స్థలం కేటాయిస్తే ప్రభుత్వంపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా తమ గ్రామ రైతులు, రైతు మిత్ర సంఘాల సహకారంతో స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకొని అభివృద్ధి చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆమె వినతిపత్రంలో వెల్లడిం చారు. ఆమె ఫిర్యాదుపై సానుకూల ంగా స్పందించిన కలెక్టర్.. త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఐకేపీ సెంటర్ ఏర్పాటుకు అవసం మైన స్థలాన్ని పరిశీలించాలని స్థానిక ఎమ్మార్వోకు ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన కలెక్టర్‌కు గంగవ్వతోపాటు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.కాగా, మై విలేజ్ షో ద్వారా గంగవ్వ ఒక సామాన్య గ్రామీణ మహిళ నుంచి అంతర్జాతీయ గుర్తింపు పొందారు. లంబాడిపల్లి గ్రామానికి చెందిన ఆమె.. యూట్యూబ్ ద్వారా తన సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి అందరినీ ఆశ్చర్యపరిచారు. పొలాల్లో కూలీ పనులు చేసుకునే గంగవ్వ.. తన గ్రామానికే చెందిన యువకుడు శ్రీకాంత్ నడిపే మై విలేజ్ షోలో తనదైన తెలంగాణ యాస, అమాయకత్వం కలగలిసిన హాస్యంతో లక్షలాది మంది హృదయాలను గెలుచుకున్నారు. ఆమెకున్న ప్రజాదరణను చూసి తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్‌లో అవకాశం లభించింది. ఆ షోలో తన సహజమైన మాటతీరుతో, చురుకైన ప్రవర్తనతో సెలబ్రిటీలకే సవాల్ విసిరారు. అనారోగ్య కారణాల వల్ల మధ్యలోనే నిష్క్రమించినా.. బిగ్ బాస్ చరిత్రలో అత్యధిక ఆదరణ పొందిన కంటెస్టెంట్లలో ఒకరిగా నిలిచారు. ఒక సాధారణ మహిళా రైతు స్థాయి నుంచి సినిమాల్లో నటించే స్థాయికి ఎదిగారు. గంగవ్వ నేటి తరం సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఒక గొప్ప స్ఫూర్తిప్రదాత అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# మహిళలకు తులం బంగారం హామీ మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన, త్వరలోనే



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ప్రకటించగా ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పలు గ్యారంటీలను అమలు చేసింది. అందులో ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మీ ఫ్రీ బస్ జర్నీ, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, రైతు రుణమాఫీ వంటి ఉన్నాయి. అయితే ఈ ఆరు గ్యారంటీల్లో ఒకటైన కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం హామీ ఇప్పటి వరకు నెరవేర్చలేదు. కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రతిసారి తులం బంగారం హామీపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళు గడుస్తున్నా ప్రధానమైన హామీలు అమలు చేయకుండా మొండి చేయి చూపించిందని విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇటీవల బండి సంజయ్ సైతం సీఎం రేవంత్ రెడ్డికి ఆరు గ్యారంటీల అమలుపై సవాల్ విసిరారు.ఈ నేపథ్యంలో హామీల అమలుపై తాజాగా ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక కామెంట్స్ చేశారు. తాము ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో మెజార్టీ హామీలు అమలవుతున్నాయని చెప్పారు. మిగతావి కూడా త్వరలోనే అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేయబోతున్నామన్నారు. తులం బంగారం హామీ కూడా త్వరలోనే అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తమ ఐదేళ్ల పదవీకాలం ముగిసేలోపు హామీలన్నీ అమలు చేస్తామన్నారు. ఆ తర్వాతే ప్రజల వద్దకు వెళ్లనున్నట్లు స్పష్టం చేశారు.తమ ఎన్నికల మేనిఫెస్టోలో 420 హామీలు లేవని అన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కావాలనే ఆ నంబర్ చెప్పి ప్రజలను పక్కదారి పట్టించేలా ప్రయత్నిస్తోందని ఫైరయ్యారు. బీఆర్ఎస్?కు ప్రజలను ఏ రకంగా పక్కదారి పట్టించాలనే జిమ్మిక్కు బాగు తెలుసునని అన్నారు. తాము చాలా ప్రాక్టికల్‌గా ఉంటూ ప్రజలకు ఆచరణ యోగ్యమైన హామీలు, పథకాలు అమలు చేస్తామని చెప్పారు. కొంచెం ఆలస్యం అయినా ప్రజలకు ఇచ్చిన అన్నీ హామీలు వంద శాతం నెరవేర్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు.ఇక సీఎం రేవంత్ రెడ్డికి సీనియర్ మంత్రులకు మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని అన్నారు. సీఎం కెప్టెన్?గా ముందుకు వెళ్తున్నారని కేబినెట్ మంత్రులంతా ముఖ్యమంత్రితో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నామని చెప్పారు. పీసీసీ రేస్?లో శ్రీధర్ బాబు ఉన్నారని జరుగుతున్న ప్రచారంపైనా క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని అన్నారు. తాము అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే అది తట్టుకోలేక ప్రతిపక్షాలు కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఫైరయ్యారు. ఇది సరైంది కాదని శ్రీధర్ బాబు హితవు పలికారు.

# మావోయిస్ట్ పార్టీ కీలక నేత సోది కేశాలు లొంగుబాటు



**హైదరాబాద్, ఏప్రిల్ 6:** మావోయిస్టు పార్టీ కీలక నేత పీఎల్‌జీఏ డిప్యూటీ కమాండర్ సోది కేశాలు అలియాస్ మల్లా లొంగిపోయారు. ఆదివారం మల్లాతో పాటు 30 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపో యారు. ఏకే 47తో పాటు పెద్ద మొత్తంలో ఆయుధాలను పోలీసులకు స్వాధీనం చేశారు. ఈ లొంగుబాటును అధికారులు అతి త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.డెడ్‌లైన్ ముగిసింది..కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మావోయిస్టులకు విధించిన డెడ్‌లైన్ మార్చి 31వ తేదీతో ముగిసింది. అమిత్‌షా వార్నింగ్ నేపథ్యంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఏపీ, తెలంగాణలకు చెందిన ఎంతో మంది కీలక నేతలు ఉన్నారు. ఇకపై ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని వారు చెప్పారు. జీవితాంతం ప్రజా ఉద్యమాలకే అంకితమని లొంగిపోయిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సత్తన్న అలియాస్ సంగ్రామ్ అన్నారు. గతంలో లాగా మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్ళే ఆలోచన లేదని, ప్రజా సమస్యల సాధన కోసమే తన జీవితం అంకితమన్నారు.

# వేసవి సెలవుల్లో కార్పొరేట్ కాలేజీల క్లాసులు.. పీడీఎస్‌యూ ధర్నా



**హైదరాబాద్, ఏప్రిల్ 6:** వేసవి సెలవుల్లో కార్పొరేట్ కాలేజీలు తరగతులు నిర్వహించడంపై పీడీఎస్‌యూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు అడ్మిషన్లు చేపట్టడంపై నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయం ముందు విద్యార్థి సంఘం ధర్నా నిర్వహించింది. కార్పొరేట్ కాలేజీలు రిజల్ట్ రాకముందే అడ్మిషన్లు తీసుకుని, ఫీజు రాయితీ పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని పీడీఎస్‌యూ ఆరోపించింది. ఇలాంటి కాలేజీల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా అడ్మిషన్లు కొనసాగిస్తున్న కాలేజీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పీడీఎస్‌యూ ప్రభుత్వాన్ని కోరింది.ప్రభుత్వం జారీ చేసిన జీఓలను పక్కన పెట్టి ప్రైవేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని పీడీఎస్‌యూ ఆవేదన వ్యక్తం చేసింది. వేసవి సెలవుల్లో కూడా క్లాసులు నిర్వహిస్తున్నాయని పేర్కొంది. ప్రభుత్వ విద్యాసంస్థలు మూతపడుతూ ఉండటం విద్యా వైషమ్యాలకు నాంది అవుతోందని పీడీఎస్‌యూ తెలిపింది. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందడం లేదని పేర్కొంది.

# ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి

**రామన్నపేట, ఏప్రిల్ 06 :** రామన్నపేట మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి గత లోపాలను సరిదిద్దుకుని రైతాంగానికి నష్టం వాటిల్లకుండా చూడాలని తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన రైతు సంఘం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యాసంగి సీజన్ వరి కోతలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నదని, ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాశులు పోసి నిండిపోతున్నవని ధాన్యం కొనుగోలు ప్రారంభించక పోవడంతో గతంలో మాదిరిగా




అకాల వర్షాల మూలంగా ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.వెంటనే కొనుగోలు ప్రారంభిస్తే ఎలాంటి ఇబ్బంది జరగకుండా త్వరగా కొనుగోలు చేస్తే రైతులకు ఉపయోగం జరుగుతుందని దీనికోసం అధికార యంత్రాంగం చొరవ చూపాలన్నారు. నెలల తరబడి ధాన్యం రాశులు మార్కెట్ కేంద్రాల్లో నిలువ ఉండడంతో రైతులకు పట్టాల కిరాయి ఎక్కువై ధాన్యం తడిసి రంగు మారుతుండడంతో రైస్ మిల్లు యజమాన్యం కోతలు విధించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ఉందని ఆర్థికంగా రైతు నష్టపోవాల్సి వస్తుందన్నారు. కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని, గన్నీ బ్యాగుల కొరతను నివారించాలని మార్కెట్లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, లారీల కొరత లేకుండా చూడాలన్నారు.అలాగే ధర్మారెడ్డిపల్లి కాల్వ పనులు త్వరితగతిన పూర్తి చేసి జూన్ నెల నాటికల్లా రామన్నపేట ప్రాంత రైతులకు నీరు అందివ్వాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా బోయిని ఆనంద్, మండల కార్యదర్శిగా గన్నెబోయిన విజయభాస్కర్, ఉపాధ్యక్షులుగా కందుల మల్లారెడ్డి, తాళ్లపల్లి జితేందర్, మండల కమిటీ సభ్యులుగా కొమ్ము అంజమ్మ, కరకంటి మల్లయ్య, బోల్ల వెంకన్న, దేవరపల్లి భిక్షం రెడ్డి, దాడి మల్లారెడ్డి, సిల్వర్ రాజు, తాదూరి కిష్టయ్య, కాకులారపు కల్పన, గంగాదేవి అంజయ్య, బండ జగన్మోహన్ రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు.

# 307 కు దూరంగా ఉంటే మరకలు మాయమా.?

- ఒక్కో గది నిర్మాణానికి లక్షలు వసూలు.
- తప్పించుకునేందుకు రెవెన్యూ పాట్లు.?










**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 6 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం సర్వే నెం.307లో అక్రమ నిర్మాణాల కలకలం కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధిలోని గాజులరామారం సర్వే నంబర్ 307లో పరదాలు మాటున అక్రమంగా గదుల నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంపై మండల రెవెన్యూ అధికారులను ప్రశ్నించగా, ఆ భూమిని ఇప్పటికే పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించామని బాధ్యతలు తప్పించుకునే ప్రయత్నంలో భాగంగానే అధికారులు చెబుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

అయితే, స్థానిక ప్రజలు మాత్రం రెవెన్యూ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు నుంచి ఆరు సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులు, కబ్జాదారులు కుమ్మక్కై ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పుడు అదే భూమి తమ పరిధిలోకి రాదని చెప్పడం బాధ్యత నుండి తప్పించుకునే ప్రయత్నమని మండిపడుతున్నారు.

ప్రభుత్వానికి చెందిన విలువైన భూములు వందల కోట్ల రూపాయల విలువ కలిగి ఉండగా, అధికారుల అండదండలు ఉండటంతో కబ్జాదారులు నిర్భయంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, సర్వే నంబర్ 307లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**307 కి దూరంగా ఉంటే మరకలు మాయం కావు.**
కుత్బుల్లాపూర్ పరిధిలోని గాజులరామారం సర్వే నెంబర్ 307లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజురోజుకీ వివాదాస్పదంగా మారుతోంది. ఈ స్థలానికి సంబంధించి రెవెన్యూ అధికారులు తమ పరిధిలోకి రాదని చెప్పడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది.స్థానికుల ఆరోపణల ప్రకారం, గతంలో ఇదే ప్రాంతంలో నిర్మాణాల కోసం ఒక్కో గదికి లక్షల రూపాయల మేరకు అక్రమంగా వసూళ్లు జరిగాయని ప్రచారం ఉంది. అయితే అప్పటివరకు మౌనం వహించిన అధికారులు, ఇప్పుడు మాత్రం "సర్వే నెంబర్ 307 మా పరిధిలో లేదు" అని చెబుతూ బాధ్యత నుండి తప్పించుకోవడం అనుమానాలకు తావిస్తోంది.

"ఇంతకాలం జరుగుతున్న అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇప్పుడే పరిధి కాదని చెప్పడం వెనుక ఉద్దేశం ఏమిటి?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రజలు హెచ్చరిస్తూ, "సర్వే నెంబర్ 307కి దూరంగా ఉంటే మరకలు మాయం కావు. గతంలో జరిగిన వ్యవహారాలపై బాధ్యత వహించాల్సిందే" అని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి -- ఆకుల సతీష్ .



**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 6 (పీపుల్స్ న్యూస్) :** మెడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ భూములు భారీ స్థాయిలో అన్యాక్రాంతం అవుతున్నాయని, అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఆకుల సతీష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు.నిజాంపేట్ సర్వే నెం. 233/22, 24, 25, 26, 27 లో 1964--65 సంవత్సరాల్లో సుమారు 14 ఎకరాల లావణ్య పట్టా భూమిని నిజాంపేట్ ప్రాంతానికి చెందిన కొంతమంది రైతులకు వ్యవసాయం కోసం కేటాయించారు. అయితే, అసైన్ రైతులు సంబంధిత అధికారుల నుంచి ఎన్‌వోసీ పొందకుండా ఈ భూమిని అక్రమంగా వెంచర్‌గా(2008) మార్చి ప్లాట్లుగా విక్రయించారన్నారు. ఈ అక్రమాలపై అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భూమి బదిలీలను/ప్లాట్స్ చేయడం (2010)రద్దు చేశారు. అనంతరం అమృత రావు హైకోర్టులో కేసు వేయగా, అధికారులు సరైన కౌంటర్ దాఖలు చేయకపోవడంతో కేసు అనుకూలంగా వెళ్లలేదన్నారు. ప్రస్తుతం ప్రైవేట్ వ్యక్తులు గత 5 రోజులుగా ఈ భూమిని ఆక్రమించి భూమి చదును చేయడం, నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రగతి నగర్ -- సర్వే నెం. 186 ప్రగతి నగర్‌లోని సర్వే నెం. 186లో సుమారు 15 గుంటల ప్రభుత్వ భూమిని సర్వే నెం.182గా చూపిస్తూ అక్రమంగా ప్లాట్లుగా రిజిస్ట్రేషన్ చేశారు. అనంతరం ఈ భూమిని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి.వి. రాఘవులకు గిఫ్ట్ డీడ్ ద్వారా బదిలీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ భూమిలోనే నిర్మాణ అనుమతులు కూడా పొందినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు కేవలం సర్వే నిర్వహించి అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదన్నారు. నిజాంపేట్‌లోని 14 ఎకరాల ప్రభుత్వ భూమిపై జరుగుతున్న ఆక్రమణలను వెంటనే నిలిపివేయాలన్నారు. హైకోర్టులో తక్షణమే అప్పీల్ పిటిషన్ దాఖలు చేయాలన్నారు. భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలన్నారు. ప్రగతి నగర్ సర్వే నెం. 186లోని ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు. హెచ్ఎండీఏ ఇచ్చిన అక్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలన్నారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి కాబట్టి వాటిని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాండు, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని రక్షించిన యువకుడికి సీపీ వీసీ సజ్జనర్ సన్మానం.









**హైదరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో,ఏప్రిల్ 6 (పీపుల్స్ న్యూస్):** ఆపదలో ఉన్న ఓ ఎనిమిదేళ్ల బాలికను తన సమయస్ఫూర్తితో రక్షించిన మహ్మద్ ఫిరోజ్ అనే యువకుడిని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ అభినందించారు. హైదరాబాద్ బషీర్ బాగ్ లోని పాత సీపీ కార్యాలయంలో సోమవారం ఉన్నతాధికారులతో కలిసి ఫిరోజ్‌ను శాలువాతో సత్కరించి, లిప్రశంసా పత్రంతో పాటు నగదు రివార్డు అందజేశారు.ఈ నెల 1వ తేదీన అబిడ్స్ ప్రాంతంలోని ఒక పాఠశాల ముగిసిన తర్వాత, ఇంటికి వెళ్తున్న బాలికను మెహదీపట్నం హిల్స్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ సలీం మాయమాటలతో తన ఆటోలోకి ఎక్కించుకున్నాడు. బాలికను గోల్కొండలోని ఒక నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించాడు. అదే సమయంలో మసీదు నుంచి బయటకు వస్తున్న ఫిరోజ్.. ఆటోలో చిన్నారి ఏడుస్తుండటాన్ని గమనించారు. అనుమానం వచ్చి వెంటనే ఆటోను అడ్డుకున్నారు. భయంతో వణికిపోతున్న చిన్నారిని ప్రశ్నించగా.. డ్రైవర్ తనతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఏడుస్తూ చెప్పింది. నిందితుడిని ఫిరోజ్ నిలదీయడంతో, ప్రమాదాన్ని ఊహించిన ఆటో డ్రైవర్ బాలికను అక్కడే వదిలేసి పరారయ్యాడు.వెంటనే అప్రమత్తమైన ఫిరోజ్.. బాలిక దగ్గరున్న ఐడీ కార్డు లో ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా ఆమె తండ్రికి సమాచారం అందించారు. అదే సమయంలో అప్పటికే ఆందోళనతో స్కూల్ దగ్గర బాలిక తల్లిదండ్రులు విలపిస్తున్నారు. విధులు ముగించుకుని వెళ్తున్న అబిడ్స్ పీఎస్ బ్లూ కోట్స్ కానిస్టేబుళ్లు సాయికృష్ణ, కేదార్ సింగ్ లు ఈ విషయాన్ని గమనించారు. ఫిరోజ్ ఫోన్ చేసిన విషయాన్ని వారు తెలుసుకుని తక్షణమే గోల్కొండకు చేరుకుని బాలికను సురక్షితంగా తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కేసులో నిందితుడు సలీంను ఏప్రిల్ 2న అరెస్ట్ చేసిన పోలీసులు, ఆటోను సీజ్ చేసి రిమాండ్‌కు తరలించారు.సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు స్పందించే గుణం సమాజానికి ఆదర్శమని సీపీ వీసీ సజ్జనర్ కొనియాడారు. నేరం జరుగుతున్నప్పుడు మౌనంగా ఉండకుండా, బాధ్యతాయుతమైన పౌరుడిగా ఫిరోజ్ స్పందించారని ప్రశంసించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి సమయస్ఫూర్తిని, సాహసాన్ని అలవరచుకోవాలన్నారు. నేర రహిత సమాజం దిశగా పౌరులు చూపే ఇలాంటి చొరవ వెలకట్ట లేనిదన్నారు. సమర్థవంతంగా పనిచేసి బాలికను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన బ్లూ కోట్స్ కానిస్టేబుళ్లు సాయికృష్ణ, కేదార్ సింగ్ ను కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ ఎన్. శ్వేత, డీసీపీలు కె.శిల్పవల్లి, ఎస్.శ్రీనివాస్, లావణ్య నాయక్ జాదవ్ , ఎసిపి ఆబిడ్స్.పి.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## వేసవి సెలవుల వేళ పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

**- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్.**



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 6 (పీపుల్స్ న్యూస్) :** వేసవి సెలవుల వేళ పిల్లల పట్ల తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్ల వినియోగం మితిమీరితే అది పిల్లల భవిష్యత్తుకు ముప్పుగా మారుతుందని ఆయన అన్నారు.ఒకప్పుడు వేసవి సెలవులంటే అమ్మమ్మ ఊరి జ్ఞాపకాలు, పచ్చని చెరువు గట్లు, మైదానాల్లో ఆటపాటల కోలాహలం ఉండేదని, నేడు బాల్యం కేవలం ఐదు అంగుళాల స్మార్ట్ ఫోన్ తెరకే పరిమితమైపోవడం ఆందోళనకరమని అన్నారు. తల్లిదండ్రులు తమ పనుల్లో నిమగ్నమై పిల్లలకు సమయాన్ని కేటాయించలేకపోవడం వల్లే వారు డిజిటల్ మాయాజాలంలో చిక్కుకుంటున్నారని అన్నారు. దీనివల్ల పిల్లలు తీవ్రమైన ఒంటరితనానికి గురవుతున్నారని తెలిపారు. పిల్లలు సోషల్ మీడియాలో అపరిచితుల ఉచ్చులో పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రీల్స్ వంటి వ్యసనాలకు బానిసలై నిద్రాహారాలు మాని ఆరోగ్యాన్ని, ఉజ్వల భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని ఆయన చెప్పారు. చిన్నపాటి మందలింపులకే మనస్తాపం చెంది ఇల్లు వదిలి వెళ్లిపోతున్న సంఘటనలు ఇటీవల నగరంలో వెలుగులోకి వస్తున్నాయని, ఇవి ఆయా కుటుంబాల్లో తీరని మనోవేదనను మిగిలిస్తున్నాయని అన్నారు. ఈ వేసవి సెలవుల్లో పిల్లలకు ఖరీదైన గ్యాడ్జెట్ల కంటే మీ సమయాన్ని కానుకగా ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలు ఇంటర్‌నెట్‌లో ఏం చూస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనే అంశాలపై నిరంతరం నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పరీక్షల ఫలితాలు వచ్చే సమయంలో వారికి కొండంత భరోసానిస్తూ, ప్రతి కదలికను గమనిస్తూ సరైన దిశానిర్దేశం చేయాలని కోరారు. తల్లిదండ్రుల అప్రమత్తతే బిడ్డల బంగారు భవిష్యత్తుకు శ్రీరామరక్ష అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు అందజేత.

**అశ్వారావుపేట , ఏప్రిల్ 6 (పీపుల్స్ న్యూస్) :** దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన బాల రవికుమార్ మోరంపూడి చెన్నారావు ఆర్థిక సహాయంతో అదే గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు ఆట వస్తువులు టీవీ తదితర వస్తువులు అందించిన నేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాఠశాలలో వాటిని ఆవిష్కరించి దాతలను అభినందించి సన్మానించారు.









అనంతరం అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వాడపల్లి నవమణిరాజు, పర్వతనేని ప్రభాకరరావు, బాల ప్రమీలారాణి , దొడ్డా సరోజినీ, దొడ్డా సత్యావతి లను పరామర్శించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బేతం రుక్మిణి, ఎంఈఓ జగపతి, ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాసరెడ్డి, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.**





**అశ్వారావుపేట , ఏప్రిల్ 6 (పీపుల్స్ న్యూస్) :** గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించి కొత్తగా ఎన్నికైన సర్పంచులు, పాలకవర్గాలతో కలిసి గ్రామాల్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో సోమవారం 99 రోజుల కార్యాచరణ ప్రగతి ప్రణాళిక పై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలో చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్‌లో అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల అధికారులతో పాటు కొత్తగా ఎన్నికైన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గ్రామాల్లో ఇప్పటికే పరిష్కారమైన సమస్యలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై సమీక్ష చేపట్టారు. ముఖ్యంగా వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు అవసరమైన చోట బోర్లు, మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు అలాగే త్వరలో ప్రారంభం కానున్న రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు విధానంపై కూడా సమగ్రంగా చర్చించారు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి



ఇళ్లు అందేలా పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడంలో ఎలాంటి లోపం లేకుండా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన











**అశ్వారావుపేట ,ఏప్రిల్ 6 ( పీపుల్స్ న్యూస్) :** పేదలకు సొంతింటికల నెరవేర్చటం ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా తొట్టిపంపు, మర్రిగూడెం, అబ్బుగూడెం గ్రామపంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా గ్రామాల్లో నిర్మాణం పూర్తయిన రహదారులను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన లబ్ధిదారుల ఇళ్లలో గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు అర్హతగల ప్రతి కుటుంబానికి రాబోయే మూడు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయిలో రాణిస్తున్న అనురాగ్ విద్యార్థులు




**పోచారం, ఏప్రిల్ 6:** ప్రతిభను పెంపోందించేందుకు అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడంతో పోచారం పరిధిలోని అనురాగ్ యూనివర్సిటీ విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని జనగామా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. యునివర్సిటీలో సినర్జి 2026 వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ యునివర్సిటీ అభివృద్ధి అంచెలంచెలుగా కృషి చేస్తూనే, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు.దీంతో అనురాగ్ యూనివర్సిటీ విద్యార్థులు విద్యతోపాటు, క్రీడలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ పట్ల అత్యంత ప్రతిభను కనబరుస్తున్నారని చెప్పారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అర్చనా మంత్రి మాట్లాడుతూ భవిష్యత్ నాయకులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సీఈవో నీలిమ, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్ట్రాటజీ అనురాగ్ పల్లా, యూనివర్సిటీ డీన్‌లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందిస్తాం : ఎమ్మెల్యే జారె









**అశ్వారావుపేట , ఏప్రిల్ 6 (పీపుల్స్ న్యూస్) :** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందిస్తామని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం నందు ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల , ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్ళికి ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అనేక కుటుంబాలను ఆదుకుంటుందన్నారు. దరఖాస్తు చేసిన కొద్ది రోజుల్లోనే నిధులు మంజూరు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జగదీశ్వరి, ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంపీఓ షబానా , ఎంఈఓ ఆనంద్ కుమార్, పర్సా వెంకట్, భానోత్ భీముడు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు మెంబర్లు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

# సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే !

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది. ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండాకాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సిపిఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి. దీనిపై చంద్రబాబు పట్టుబట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పోరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభించే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్లు ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలాపాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రానికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజవాయువును కనీసం 50శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటాయించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా వినియోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300- 350కు, యూనిట్




కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండిస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధం గా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజవాయువులో 50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయువులో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అందువల్ల సహజ వాయువు విషయంలో ఒత్తిడి పెంచితే కేంద్రం దిగిరాక తప్పదు. ప్రజలు కూడా ఆందోళనలకు దిగితే తప్ప రాష్ట్రానికి చురుకు పుట్టదు.

---

## గ్యాస్ కొరతతో హోటల్ పరిశ్రమ కుదేలు

- వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- ప్రైవేట్ హోటల్స్ అసోసియేషన్ విజ్ఞప్తి



**విజయవాడ,ఏప్రిల్6:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు రాష్ట్రంలోని హాస్పిటాలిటీ రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ముఖ్యంగా స్టార్ హోటల్ విభాగంపై ప్రభావం చూపుతోందని ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మేరకు ఆష ప్రెసిడెంట్ ఆర్‌వి.స్వామి ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం గ్లోబల్ స్థాయిలో ఇంధన ధరలు పెరగడంతో పరిశ్రమ ఖర్చు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రవాణా, విద్యుదుత్పత్తి, సరఫరా వ్యవస్థలు, మొత్తం సేవల నిర్వహణ వ్యయాలు పెరిగాయని, దీనివల్ల స్టార్ హోటళ్లలో ఆపరేటింగ్ ఖర్చులు గణనీయంగా పెరిగాయని తెలిపారు. ప్రధానంగా ఎల్‌పిజి సరఫరా అస్థిరత, ధరల పెరుగుదల తీవ్రమైన సమస్యగా మారిందని పేర్కొన్నారు. పలు హోటళ్లు సిలిండర్ రీఫిల్ ఆలస్యం, సరఫరా లోపాలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధన మార్గాలను అన్వేషించాల్సి వస్తోందని పేర్కొన్నారు. అవి ఎక్కువ ఖర్చుతో కూడుకున్నవని, నిర్వహణ పరంగా సవాళ్లను కలిగిస్తున్నాయని తెలిపారు. కుకింగ్ ఆయిల్, రవాణా ఖర్చులు, ఇతర అవసరమైన సరుకుల ధరలు పెరగడం వల్ల మెనూ ధరలను 20 నుంచి 30 శాతం వరకు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అయినప్పటికీ, వినియోగదారుల సంతృప్తి, సేవా ప్రమాణాలను నిలబెట్టడానికి హోటళ్లు కొంతభాగాన్ని స్వయంగా భరించే ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. నిరంతర ఖర్చు పెరుగుదల లాభాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు హోటళ్లు పలు ఆపరేషనల్ చర్యలను చేపట్టాయని, వాటిలో వంట గది ప్రక్రియలను మెరుగుపరచడం, మెనూలను సరళీకరించడం, శక్తి వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలు ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితి పర్యాటక రంగంపై కూడా పరోక్ష ప్రభావాన్ని చూపుతోందని పేర్కొన్నారు. విమాన ఇంధన ధరలు పెరగడం వల్ల ఎయిర్ ఫేర్‌లు అధికమయ్యాయని, దీనివల్ల కార్పొరేట్, లీజర్ ట్రావెల్‌లో కొంత జాగ్రత్త దృక్పథం కనిపిస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఆక్యుపెన్సీ స్థాయిలు స్థిరంగా ఉన్నప్పటికీ, పరిస్థితి ఇలాగే కొనసాగితే డిమాండ్ తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్టార్ హోటల్ రంగం ప్రస్తుతం ఉద్యోగులను కొనసాగిస్తోందని, దీర్ఘకాలికంగా ఈ పరిస్థితి కొనసాగితే ఉద్యోగ స్థిరత్వంపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఎల్‌పిజి, ధరల సమస్య ప్రస్తుతం హాస్పిటాలిటీ రంగాన్నీ ప్రభావితం చేస్తోన్న పేర్కొన్నారు. హోటల్ పరిశ్రమకు ఎల్‌పిజి సరఫరా నిరంతరంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ క్లిష్ట సమయంలో ఇన్‌పుట్ ఖర్చులను నియంత్రించేందుకు తగిన సహాయ చర్యలను చేపట్టాలని ఆషా విజ్ఞప్తి చేసింది. తక్షణ చర్యలు తీసుకుని పరిశ్రమ కాపాడాలని కోరారు.

## చంద్రబాబు చేతిలో ఐదూళ్ల భవిష్యత్

**భద్రాచలం అభివృద్ధికి ఐదూళ్లే ముఖ్యం**

**మౌనంగా ఐదు మండలాలను కలుపుకున్న బాబు**

**మంత్రి తుమ్మల లేఖతో మరోమారు తెరపైకి సమస్య**

**భద్రాచలం,ఏప్రిల్6:** భద్రాచలం అభివృద్ధికి, నీటి మునక గండం నుంచి బయటపడడానికి ఇప్పుడు ఐదూళ్లు అవసరం గతంలో విభజన తరవాత ఏకపక్ష నిర్ణయంతో ఐదు మండలాలను ఎపిలో కలిపారు. భద్రాచలానికి ఆనుకొని ఉన్న 5 గ్రామాలను ఏపీ నుంచి వేరుచేసి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరుతోంది. గత కొన్నేళ్లుగా ఈ విషయంలో కేంద్రం నాన్చివేత ధోరణి అవలంబిస్తోంది. ఎపి ప్రభుత్వం కూడా అదే వైఖరితో ఉంది. ఐదు మండలాలను కలపడం వల్లనే పోలవరం సాధ్యం అయ్యిందని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఈ విషయంలో పట్టువిడుపులు ప్రకటించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి తనకు ముఖ్యమని ప్రకటించిన చంద్రబాబు ఈ విషయంలో మాత్రం పెదవి విప్పడం లేదు. చంద్రబాబు తలచకుంటే ఈ సమస్య చిటికెలో పరిష్కారం అవుతుంది. పరిపాలన సౌలభ్యం కోసం ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేసి గిరిజనుల ఇబ్బందులు తొలగించాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కలిపిన యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలు పరిపాలనపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను పదేపదే కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. తెలంగాణలోని రెండు భాగాల మధ్య ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నాయి. మిగిలిన సరిహద్దులు గోదావరి నది, రిజర్వు ఫారెస్టు ప్రాంతాలతో చుట్టుముట్టు ఉన్నాయి. దీంతో పరిపాలనపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామ పంచాయతీలకు పోలవరం ముంపు సమస్యతో ఎలాంటి సంబంధం లేదు. కానీ పరిపాలన, జీవనోపాధి, ప్రజాసేవల కోసం ఆ



గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే పూర్తిగా ఆధారపడి ఉన్నారు. ఏపీలో కొనసాగటం వల్ల గత 12 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామాల్లోని గిరిజనులు తమ ఊళ్లను తెలంగాణలోనే కలపాలని ఎప్పటి నుంచో కోరుతున్నా, కేంద్రం కానీ, ఎపి కానీ పట్టించుకోవడం లేదు. ఇక, ఆ గ్రామాల ప్రజలు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 282 కిమీల దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఇందుకోసం 8 గంటల సమయం పడుతుందని పేర్కొంటున్నారు. మరోపక్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రం కేవలం 40 కిమీల దూరంలో ఉన్నదని, గంటలో జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చు. ప్రస్తుత సరిహద్దుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, అవసరమైన సరుకులు తరలించేటప్పుడు తరుచుగా తనిఖీలు, అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ ప్రాంతం ఛత్తీస్‌గఢ్- ఒడిసా రాష్ట్రాలకు సమీపంలో ఉండటంతో పోలీసింగ్, శాంతిభద్రతల సమస్యలు కూడా తలెత్తుతున్నదని ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం తెలంగాణలో ఉండగా,ఈ ఆలయానికి సంబంధించిన కొన్ని భూములు ప్రస్తుతం పురుషోత్తపట్నం ప్రాంతంలో ఉన్నాయి. ఈ దేవాలయ భూముల విషయంలో గతంలో అక్కడికి వెళ్లిన మహిళా ఇవోపై దాడి జరిగింది. ఇది శాంతిభద్రతల సమస్యగా మారింది. దేవాలయ నిర్వహణ సులభంగా ఉండేందుకు ఈ భూభాగాలను తిరిగి తెలంగాణలో కలపటం అత్యవసరం కూడా. ఈ భౌగోళిక సమస్య కొనసాగితే భద్రాచలం దేవాలయం అభివృద్ధి ప్రణాళికకు ఆటంకం ఏర్పడుతుందని ప్రభుత్వ వర్గాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాక, ఆ ఐదు గ్రామాలు ఐదో షెడ్యూలులో ఉండటంతో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు గిరిజనులకు అందటం లేదని గిరిజన నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఐదు గ్రామ పంచాయతీలు, 19 రెవెన్యూ గ్రామాలు తిరిగి తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి కలపాల్సిన అసవరం ఉఎంతైనా ఉందని. కేంద్ర మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోమారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి జరగబోతతున్నాయి. ఈ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇప్పుడే నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి ఆయన ఓ లేఖ రాశారు. ఆ ఐదు గ్రామాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదివరకే ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే ఇప్పుడు చంద్రబాబు కనుక నిర్ణయం తీసుకుంటే సమస్య సులువుగా పరిష్కారం అవుతుంది. అందుకు ఆయన సానుకూలంగా ముందుకు రావాల్సి ఉంది.

## ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులు నిలిపివేత

- ఎయిర్ ఇండియా వెల్లడి

**న్యూఢిల్లీ,ఏప్రిల్6:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. మే 31 వరకు ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌కు వెళ్లే సర్వీసులను, అక్కడి నుండి వచ్చే అన్ని విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ప్రయాణికులు, విమాన సిబ్బంది భద్రతను దష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా వెల్లడించింది. ఈ కాలంలో ప్రయాణానికి ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న వారికి పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని, లేదా ఒకసారి ఉచితంగా ప్రయాణ తేదీని మార్చుకునే వెసులుబాటు కల్పిస్తామని ప్రకటిచింది. మే 31 తర్వాత అప్పటి పరిస్థితులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది.



## హీరోలా..జీరోలా !

పక్షులు చీమల్ని మింగేస్తాయి..
చనిపోయిన పక్షిని చీమలు తింటాయి !

సంపాదన ఎన్నటికీ శాశ్వతం కాదు..
మన బతుకే ఒక తాత్కాలిక ప్రయాణం !

నేడు నీలో దాగిన యువశక్తి ..
వృద్ధాప్య ముడతల్లో బక్క చిక్కిపోతుంది !

చిట్టి జీవితంలో చిక్కుల బాధలే కాదు..
చమక్కుల తళుకుల తన్మయత్వాలుంటాయి !

నిశ్శబ్దం, చిరునవ్వులు తెలివైనవి..
అనేక సమస్యలకు అవే సరైన సమాధానాలు !

ఎవ్వరూ ఫర్‌ఫెక్ట్, పర్మనెంట్ కాకపోవచ్చు..
నకిలీ, మురికి మనసులు కాకపోతే సరి !

నీరు, ఎరువు లేకుండా మొక్క ఎదగదు..
వైఫల్య నొప్పులు పడకుండా సాఫల్యం పుట్టదు !

నీ బాధల్లో వెంట నీడలా నిలిచిన వారు..
నీ గెలుపు కోసం ఓడిన వారే అసలైన నేస్తాలు !

కాల పరిస్థితులే మనల్ని హీరోలను..
కాల మహిమే మనల్ని జీరోలను చేస్తుంది !

మధుపాళీ

## ధీరావత్ రెడ్యా నాయక్ ని సన్మానించిన తన్నీరు నాగేశ్వరరావు





**ఎన్టీఆర్ డిస్టిక్ ఏప్రిల్ 6** జగ్గయ్యపేట పట్టణం నియోజకవర్గ ఇన్-ఛార్జ్ స్వగృహం నందు వత్సవాయి మండలం మాచినేని పాలెం గ్రామ ఉపసర్పంచ్ గా ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ధీరావత్ రెడ్యా నాయక్ ని శాలువాతో సత్కరించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన కృషి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బాధవత్ కృష్ణ, ధీరావత్ గోపి నాయక్, గద్దల పేతురు, షేక్ అబ్బుజల్, మన్నె శ్రీనివాస్ రెడ్డి, నారాల గురువారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గమే నిజమైన రాజకీయ దిక్సూచి --- ముళ్లపాటి ప్రసాద్ మాస్టర్.....



**ఎన్టీఆర్ డిస్టిక్ ఏప్రిల్ 6** పెనుగంచిప్రోలు, గ్రామంలో ని ఈరోజు న బాబు జగజీవన్ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఎస్ సి సెల్ నాయకులు ముళ్లపాటి ప్రసాద్ మాస్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ముందుగా పెనుగంచిప్రోలు తూర్పు బజారు తిరుపతమ్మ ఆలయం ప్రక్కన వున్న అట్టు వంటి త్రిమూర్థులు బాబు జగజీవన్ రామ్, బి ఆర్ అంబేద్కర్, జ్యోతి రావ్ ప్యూలే విగ్రహాల కు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన్నారు, ఈ సందర్భంగా మాస్టరు మాట్లాడుతూ భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి శ్రీ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గమే నిజమైన రాజకీయ దిక్సూచి అని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన అచంచల పోరాటం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహానేతగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని, పేదల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. జయంతులు జరుపుకోవడం మాత్రమే కాకుండా, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజానికి నిజమైన సేవ చేయవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు, ముళ్లపాటి రాము,6 వార్డు మెంబరు పిడిమర్తి తులసమ్మ, తెలుగు మహిళా నాయకురా లు కోట సుధారాణి,నల్లపునేని వెంకటేశ్వర రావు, చెరువు సొసైటీ చైర్మన్ పంగా వెంకయ్య,జిల్లేపల్లి ప్రభాకర రావు, ముళ్లపాటి స్వామి,గుగులోత్ రమేష్, చాట్ల రాజా,ముళ్లపాటి మహేశ్వర రావు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రుల ఆకాంక్షల ప్రతీక అమరావతి: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**జగయ్యపేట్ట నియోజకవర్గం ఏప్రిల్ 6** జగ్గయ్యపేట పట్టణంలోని ఈరోజు న పట్టణంలో ఆనందోత్సవాలు అమరావతికి చట్టబద్ధత లభించిన శుభసందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో ఘనంగా ఆనందోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగు మహిళలు తమ ఇళ్ల ముందర రంగోలి ముగ్గులు వేసి అమరావతికి మద్దతును వినూత్నంగా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ అమరావతి ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిందని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఇది కేంద్రబిందువుగా మారుతుందని తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం రైతులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ముగ్గులతో ప్రత్యేకంగా మద్దతు తెలిపిన మహిళలను ఎమ్మెల్యే అభినందిస్తూ, వారి చైతన్యం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి కుంభాభిషేకానికి ఎమ్మెల్యే అమిలినేనిని ఆహ్వానించిన ఆర్యవైశ్య సోదరులు..



**శెట్టూరు మండలం ఏప్రిల్ 6.**కళ్యాణ దుర్గం పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారి కుంభాభిషేకం ఈ నెల 21, 22, 23 తేదీల్లో నిర్వహించనుండగా భారీ పరిశ్రమల శాఖ మంత్రి, ఆర్యవైశ్యుల ముద్దు బిడ్డ టీజీ భరత్ గారిని, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని అనంతపురంలోని వారి స్వగృహం బృందావనంలో ఆహ్వానించిన కళ్యాణదుర్గం ఆర్యవైశ్య సోదరులు..

## ఆధునిక అత్యవసరాలు - పంచ పరివర్తన సూత్రాలు

శాస్త్ర సాంకేతిక రంగాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. నిన్నటి ఆవిష్కరణ నేడు పాతబడిపోతున్నది. నేటి సాంకేతికత రేపటి మార్పుకు పునాది అవుతున్నది. నిత్య మార్పులను ఆకళింపు చేసుకుంటూ ప్రయాణం చేయవలసిన అగత్యం ఏర్పడింది. నిత్యం అప్‌డేట్ కాకపోతే అవుట్‌డేట్ కావలసి వస్తున్నది. మారుతున్న శాస్త్ర సాంకేతిక విప్లవంతో మానవాళి జీవితాల్లో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. భూమి కుగ్రామం అయిపోయింది. దూరాలు కాగితాలకు మాత్రమే పరిమితం అయ్యాయి. దేశ సరిహద్దులు రేఖలుగా మిగిలిపోతున్నాయి. స్మార్ట్ తెరలపై కొనవేళ్లతో తాకుతూ ప్రపంచాన్ని చుట్టేస్తున్నాం. డిజిటల్ మానవుడి జీవనశైలిలో సమూల మార్పులు కనిపిస్తున్నాయి. తినే తిండి నుండి ఆర్థిక లావాదేవీల వరకు అన్నీ డిజిటల్ మయం అవుతున్నాయి. అతి సుఖానికి, అత్యాశల సంపాదనకు మరిగిన మనిషిలో స్వార్థం పెరిగి పోతున్నది. నేటి దురాశతో రేపటి ఆరోగ్యకర పర్యావరణంతో రణం చేస్తున్నాడు. మానవ విలువలు, కుటుంబ పునాదులు కదులుతున్నాయి. ఒకప్పటి ఉమ్మడి కుటుంబాలు అంతరించి న్యూక్లియర్ ఫ్యామిలీలు వెలుస్తున్నాయి. నాటి నాగరికత, మానవీయ విలువలతో కూడిన పౌర సమాజం నేడు విధ్వంసం వైపు వేగంగా పరుగిడుతున్నది.

పంచ పరివర్తన్ – ఐదు సానుకూల మార్పులు:

ఈ ప్రతికూల మార్పులకు అడ్డుకట్ట వేయాల్సిన అగత్యం ఏర్పడిందని గమనించిన ఆర్‌ఎస్‌ఎస్ సంస్థ తన శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఐదు ప్రధాన అంశాలను "పంచ పరివర్తన్ (ఐదు సానుకూల మార్పులు)" అనే పేరుతో గుర్తించి విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. ఈ విధంగా గుర్తించిన ఐదు సమస్యలపై పోరాడి పునరుద్ధరించడానికి తగు ప్రజా చైతన్యం కల్పిస్తున్నారు. పంచ పరివర్తన్ సూత్రాలు నేడు ప్రపంచ మానవాళి, ముఖ్యంగా భారతీయ సమాజానికి అత్యవసరం అని గమనించాలి. ఆర్‌ఎస్‌ఎస్ గుర్తించి చేపట్టిన ఐదు (సకారాత్మక) మార్పుల్లో పర్యావరణ పరిరక్షణ, కుటుంబ (ప్రబోధన్) విలువల పునరుద్ధరణ, సమరసత లేదా హిందుస్థాన్‌లో సమైక్యత సాధన, స్వదేశీ ఉద్యమం, పౌర విధుల నిర్వహణ అనబడే అంశాలు ఉన్నాయి.

1. పర్యావరణ పరిరక్షణ:

దినదినం పర్యావరణానికి ప్రమాదం వాటిల్లుతున్నది. ప్రకృతి విధ్వంసం జరుగుతున్నది. భరతమాత హరిత వస్త్రాలకు చిల్లులు పడుతున్నాయి. పీల్చే గాలి గరళం అవుతున్నది. తాగే నీరు విషతుల్యం అవుతున్నది. నడిచే నేల ఎడారిగా, కాలుష్యాల కుప్పలుగా మారుతున్నది. అభివృద్ధి పేరుతో పర్యావరణం విధ్వంసం అవుతున్నది. మానవ ఆధునిక జీవనశైలితో కాలుష్యం కోరలు చాస్తున్నది. నేడు కావలసినది కేవలం అభివృద్ధి కాదు, సుస్థిరాభివృద్ధి కావాలనే నినాదాలు హోరెత్తుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన అభివృద్ధి కావాలని గుర్తిస్తున్నాం. రేపటి తరం ఆరోగ్యంగా బతకడానికి నేడు పర్యావరణ పరిరక్షణకు బీజాలు పడాలి. తాత్కాలిక లాభాలకు లొంగి శాశ్వత వినాశనం కోరుకోరాదు. ప్లాస్టిక్ వాడకం భూగోళాన్ని సంక్షోభంలోకి నెడుతున్నది. ఓజోన్ పొరపలుచుతోంది. అడవులు, హరిత క్షేత్రాలు అదృశ్యం అవుతున్నాయి. భూతాపం భయపెడుతున్నది. కార్బన్ ఉద్గారాలు ప్రజారోగ్య సమస్యలకు కారణం అవుతున్నాయి. సారవంతమైన నేలలు నిస్సార ఎడారులుగా మారిపోతున్నాయి. నేడు మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కుంటున్నాం. మన బొందను మనమే తవ్వుకుంటున్నాం. వ్యవసాయంలో ప్రమాదకర రసాయనాలు, క్రిమిసంహారక మందులు విచక్షణారహితంగా వాడుతూ, రేపటి ప్రమాదానికి నేడు బీజాలు వేస్తున్నాం. తినే ఆహారం విషతుల్యం అవుతున్నది. ప్రజారోగ్యం గాల్లో దీపం అవుతున్నది. మన జీవనశైలిలో స్వల్ప మార్పులతో పర్యావరణ పరిరక్షణకు పట్టం కట్టడం నేటి అత్యవసర కార్యంగా గుర్తించాలి. శిలాజ ఇంధనాలకు బదులు సాంప్రదాయేతర తరగని ఇంధనాలను వాడాలి. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి. జల సంరక్షణకు కంకనబద్ధులం కావాలి. మొక్కలు నాటడంతో పాటు అడవులను కాపాడుకోవాలి. ప్రకృతిని దేవతగా పూజించే పౌర సమాజం దానిని సంరక్షించుకోవాలి. రేపటి సమాజానికి సంపద, ఆస్తులతో పాటు ఆరోగ్యకర వాతావరణాన్ని బహుమతిగా ఇవ్వాలి. స్వచ్ఛమైన పర్యావరణం లేని యెడల మన సంపాదన అనుభవించే ఆరోగ్యకర కుటుంబాలు ఉండవు. పర్యావరణ పరిరక్షణ దిశగా పటిష్ట అడుగులు వేయాలి. నాటి సహజ ప్రకృతిని నేడు తిరిగి పునర్-ప్రతిష్టించాలి.

2. విలువలతో కూడిన కుటుంబ (ప్రబోధన్) వ్యవస్థ:

భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉన్నది. ఉమ్మడి కుటుంబాలు ప్రేమతో కలిసిమెలిసి కష్టసుఖాలు పంచుకున్నారు. నేడు చిట్టి కుటుంబాలు, సహజీవన సంసారాలు, డేటింగ్ సంస్కృతులు, సిచువేషన్‌షిప్ రిలేషన్స్ లాంటి విపరీత (అక్రమ) సంబంధాలు సర్వసాధారణం అయిపోయి విలువల పతనానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. పాశ్చాత్య సంస్కృతి వరదలో నేటి యువత కొట్టుకుపోతున్నారు. ప్రేమ, వాత్సల్యాలకు కొత్త నిర్వచనాలు పుట్టుకు వచ్చాయి. పెళ్లిళ్లు పెటాకులు అవుతున్నాయి. మామిడి తోరణాలు వాడక ముందే విడాకుల విపరీతాలు సంభవిస్తున్నాయి. మంగళ సూత్రం అప్పుడప్పుడు వాడుకునే అలంకార ఆభరణం అయ్యింది. భార్య భర్తలు, తోబుట్టువులు మధ్య హింసాత్మక ధోరణులు పెరుగుతున్నాయి. తల్లితండ్రులు సంతానానికి భారమైపోతున్నారు. కలిసి భోజనం చేయడం అరుదైపోతున్నది. అనురాగం, ఆప్యాయత, త్యాగం, మమతానుబంధాలు పలుచబడుతున్నాయి. మన సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా కొత్త కొత్త, పొట్టి పొట్టి వేషధారణలు ఫ్యాషన్ అయిపోయాయి. మన వాతావరణానికి తగిన దుస్తులకు బదులు ప్రతికూల ప్రభావం చూపే పరాయి దేశాల వస్త్రాలకు గిరాకీ పెరుగుతోంది. మాతృభాష పలకడం అవమానకరం అన్న భావనలు మొలుస్తున్నాయి. మన నగరాలు/పల్లెలు కాంక్రీట్ జంగల్స్ అయ్యాయి. మన గృహాలు అనారోగ్య సంబంధాలకు హేతువులుగా మారాయి. మనం నివసిస్తున్న గృహాలను ఆనందభవనాలు, శాంతి నివాసాలు అనే బదులు నేడు అశాంతి నెలవులు అనే దుస్థితి దాపురించింది. ఇంట్లో ప్రశాంతత, నిర్మలత్వం, పవిత్రత కరువైపోతున్నాయి. నాడు ఇంటిని స్వర్గం భావించాం. నేడు ఇంటిని విరామ (లాడ్జింగ్) కేంద్రంగా మార్చేసాం. నాడు ఇంటి గోలను ప్రేమల ఇటుకలతో కట్టుకున్నాం. నేడు షరతులతో కూడిన గోడలు కట్టుకుంటున్నాం. బాధ్యత, త్యాగాలను మరిచి పోతున్నాం.

3. సమైక్యత – సమరసత:

కులమతాల అడ్డుగోడలతో పౌర సమాజం విచ్ఛిన్నం అవుతున్నాయి. హింసాత్మక ధోరణులు పెరుగుతున్నాయి. కులం, మతం ముందు మానవత్వం వెలవెలబోతున్నది. హిందూస్థాన్‌లో జీవిస్తున్న జనాభా సంఘటితం కావాలనే ఉద్యమం చేపడుట్టాలి. కులమతాలు అతీతంగా ఏకం కావలసిన అగత్యం ఏర్పడింది. శాంతియుత సమైక్య పౌర సమాజం పునర్-నిర్మాణం జరగాలి. ఆరు ముఖ్య మతాలు, 3000లకు పైగా కులాలు, 25,000 వరకు ఉపకులాలు ఉన్న హిందూ భారతం నేడు సమైక్య శక్తిగా ఎదగాలి. బడుగు బలహీన వర్గాలు, బలమైన అగ్ర వర్గాలు కాకుండా బాధ్యతగల పౌర వర్గాలుగా పునరేకరణ కావాలి. అంటరానితనం అంతం కావాలి. కులం పేరుతో పాతాళంలోకి కూరుకుపోరాదు. మతం పేరుతో మానవత్వం మరువరాదు. అందరం కలిసిమెలిసి కదం తొక్కాలి. ప్రపంచానికి సమైక్య భారతీయ సమాజం దారి దీపం కావాలి. సమరసత భావనలను సమాజంలోకి విస్తరించడానికి విహెచ్‌పి చేస్తున్న కృషి శ్లాఘనీయం. ఉన్న వాడు లేని వాడు, అగ్ర నిమ్న వర్గాలు లాంటి పదాలకు తావులేకుండా మేధావులు, శ్రమజీవులు అనబడే పదాలకు కట్టుబడి ఉండాలి. కులమతాల విభేదాలకు ఆజ్యం పోస్తున్న దేశద్రోహులను ఏరి పారేయాలి, పాతరేయాలి.

4. స్వదేశీ ఉద్యమం:

డిజిటల్ ప్రపంచంలో 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. భారత్ సుస్థిరాభివృద్ధిలో దూసుకుపోతున్నది. విదేశీ సంబంధాలు పటిష్టం అవుతున్నాయి. మన ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి విదేశీ దిగుమతులను తగ్గించడం, ఎగుమతులను పెంచడం జరగాలి. దిగుమతులను తగ్గించడానికి స్వదేశీ వస్తువుల ఉత్పత్తి, వినియోగం పెరగాలి. భారతీయ ఉత్పత్తులను అక్కున చేర్చుకోవాలి. విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాలి. యువభారతం నైపుణ్య విద్య కలిగిన మహోన్నత శక్తిగా ఎదగాలి. దేశీయ వస్తు సేవలకు పట్టం కట్టాలి. స్వదేశీ దుస్తులు, ఆహార ఉత్పత్తులు, గృహ నిర్మాణాలు, నిత్య అవసరాలను తయారు చేసే కేంద్రంగా భారత్ కొత్తపుంతలు తొక్కాలి. విదేశీ వస్తు దిగుమతుల వరదలకు అడ్డుకట్ట పడాలంటే ప్రత్యామ్నాయ స్వదేశీ వస్తు ఉత్పత్తులు, వినియోగం విరివిగా జరగాలి. నేటి మన యువత రేపటి టెక్నోక్రాట్లు, సైంటిస్టులు, ఇన్నొవేటర్స్, క్రియేటర్స్, ఎంటర్‌ప్రూనర్స్, బిజినెస్‌మెన్, ట్రేడ్స్‌మెన్, రీసెర్చర్స్ కావాలి. భారత దేశం విదేశాలను ఆదర్శంగా నిలవాలి.

5. పౌర విధులు – బాధ్యత కలిగిన పౌర సమాజం :

భారత రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలను కూడా ఇవ్వడం జరిగింది. హక్కులు అనుభవించే పౌరులు బాధ్యతలు కూడా భుజాన వేసుకోవాలి. పౌర విధులు తూచా తప్పకుండా పాటించాలి. స్వీయ క్రమశిక్షణ మన శాశ్వత ఆభరణం కావాలి. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలి. పౌర నియమనిబంధనలను పాటించడం మరువరాదు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాలి. పన్నులను విధిగా చెల్లించాలి. మన విధులను మనస్ఫూర్తిగా నిర్వహించాలి. అక్రమాలు, అవినీతి, లంచగొండితనాలకు తావులేని భారతం నిర్మించబడాలి. క్రమశిక్షణ కలిగిన సైనికుల వలె మన జీవనశైలి క్రమబద్ధం కావాలి. రోడ్డు నియమాలు పాటించాలి. జాతీయ ఆదాయానికి దోహదపడాలి. న్యాయమైన చట్టాలను గౌరవించాలి. నైతికతతో కూడిన రాజకీయ వ్యవస్థ కావాలి. ఉద్యోగులు తమ విధులకు కట్టుబడి ఉండాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. దేశ రక్షణ విషయంలో ప్రాణాలకు తెగించి ముందుకు రావాలి. జాతి సహజ వనరులపై దొంగ చూపు సారించే ప్రభుద్దుల కళ్లు పీకేయాలి. మన గాలి, మన నీరు, మన నేల అనే నినాదం నిత్య మంత్రం కావాలి.

రాబోయే రోజుల్లో అగ్ర రాజ్యాల సరసన అభివృద్ధి చెందిన దేశంగా భారతం నిలువడానికి పంచ పరివర్తన్ సూత్రాలు ఎంతగానో ఉపయోగపడతాయి. పర్యావరణాన్ని సంరక్షించుకుంటూ, కుటుంబ విలువలకు పట్టం కడుతూ, స్వదేశీ వస్తు వినియోగాలకు ఊతం ఇస్తూ, సమైక్యతకు పెద్ద పీట వేస్తూ, పౌర విధులకు ప్రాణం పోస్తూ ముందుకు సాగిన భారతానికి భవ్య భవిష్యత్తు నిక్కంగా కనిపిస్తున్నది. 1.47 బిలియన్ల భారత జనాభా పంచ పరివర్తన్ సూత్రాల పునాదులపై ఏకతాటిపై నిలిస్తే, మన ఎదుగుదల పరాయి దేశాలకు ఈర్ష్యజనకంగా, స్వదేశీయులకు గర్వకారణంగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

జై జవాన్, జై కిసాన్, జై విద్వాన్, జై అనుసంధాన్ !

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

## నేటి ఆరోగ్యమే రేపటి ఉజ్వల భవిత

### (07 ఏప్రిల్ "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా)

ఆరోగ్యమే ప్రగతికి సోపానం. ఆరోగ్యమే ఆనంద మహాభాగ్యం. శారీరక మానసిక ఉల్లాసానికి ఊతం సణపూర్ణ ఆరోగ్యమే. దీర్ఘాయువు, మహదానంద హేతువు కేవలం మన ఆరోగ్యం మాత్రమే. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ సమతుల్యత మాత్రమే సంపూర్ణ ఆరోగ్యమని, కేవలం జ్వరం లేకపోవడం ఆరోగ్యం కాదని వివరించడం జరిగింది. ఏవి లేకపోయినా ఆరోగ్యం వరంగా పొందిన వారు మాత్రమే భాగ్యవంతులని, అన్నీ ఉండి కూడా ఆరోగ్య సమస్యలు ఉన్న వారు నిరు పేదలుగానే పరిగణించాలి. కరోనా విపత్తు తర్వాత ప్రతి ఒక్కరికీ ఆరోగ్య ప్రాధాన్యత అవగతం అయ్యింది. నేటి అత్యాధునిక వేగవంతమైన డిజిటల్ యుగంలో పర్యావరణ కాలుష్యం, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు ఆరోగ్యాన్ని నిశ్శబ్దంగా హరిస్తూనే ఉన్నాయి, ఆసుపత్రుల గిరాకీలు పెరుగుతూనే ఉన్నాయి.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం-2026 ఇతివృత్తం:

ప్రపంచ ఆరోగ్య సంస్థను ఏర్పాటు చేసిన శుభ సందర్భానికి గుర్తుగా 1950 నుంచి ప్రతి ఏట 07 ఏప్రిల్‌న విశ్వవ్యాప్తంగా "ప్రపంచ ఆరోగ్య దినం" లేదా "వరల్డ్ హెల్త్ డే"ను పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ దేశాల ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు ఇతర సంస్థలు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం-2026ను "ఆరోగ్యం కోసం అందరం కలిసి : వైజ్ఞానిక శాస్త్రాన్ని తోడుగా చేసుకొని (టుగెదర్ విత్ హెల్త్ : స్టాండ్ విత్ సైన్స్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. నేటి మాతాశిశు ఆరోగ్యమే రేపటి సౌభాగ్య భవితకు పునాది అని ప్రచారం చేయడం తప్పనిసరి. మాతృ శిశు మరణాలను కట్టడి చేయడం, గర్భిణులకు పోషకాహారం అందించడం,నవజాత శిశువులను పూలలో పెట్టి కాపాడుకోవడం, మహిళాలోక ఆరోగ్యానికి ఊపిరులూదడం లాంటివి నిరంతరం విధిగా కొనసాగాలి. నేటి ఆధునిక యుగంలో సహితం సాలీనా 3 లక్షల గర్భిణి స్త్రీలు మరణించడం, 2 మిలియన్లకు పైగా శిశువులు తొలి మాసంలోనే ప్రాణాలు వదలడం, 2 మిలియన్స్ బిడ్డలు గర్భంలోనే ప్రాణాలోదలడం విచారకరం.

సరళ జీవనశైలినా విధిగా పాటించడం:

వేకువజామున నిద్ర లేవడం, నిత్యం శారీరక వ్యాయామం చేయడం, సరళ ఆహారపు అలవాట్లను పాటించడం, తగు సమయం నిద్ర పోవడం, సమయపాలన పాటిస్తూ దినచర్యను అనుసరించడం, ఆశావహ దృక్పథంతో ముందుకు సాగడం, దురలవాట్లకు దూరంగా ఉండడం, రాత్రి 9 గంటలకు నిద్రించే అలవాటు చేసుకోవడం, పోషకాహారం పరిమితంగా తీసుకోవడం లాంటివి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని తెలుసుకొని అనుసరించే ప్రయత్నం చేద్దాం. ప్రజలకు ఆరోగ్యకర జీవనశైలి పట్ల అవగాహన కల్పించడం, వ్యాధుల వ్యాప్తి పట్ల వివరణలు, మానసిక ఆరోగ్య ప్రాధాన్యం, వైద్య ఆరోగ్య రంగానికి నిధుల కేటాయింపులో పెద్ద పీట వేయడం, మాతాశిశు ఆరోగ్యం గూర్చి ప్రచారం చేయడం, ఆరోగ్యాన్ని మింగజూస్తున్న దురలవాట్ల పట్ల హెచ్చరికలు చేయడం లాంటివి ఈ రోజున నిర్వహించడం జరుగుతుంది. ఆరోగ్యకర కుటుంబాలు, పౌర సమాజానికి పునాదులు మాతా శిశు ఆరోగ్య పరిరక్షణ మాత్రమే అని తెలుసుకుంటూ, నేటి వైద్య ఆరోగ్య పెట్టుబడి రేపు వందల రెట్ల అభివృద్ధికి పునాదులుగా మారతాయని తెలుసుకుందాం.

సమోన్నత సంతోషం, కుటుంబ శ్రేయస్సు, శాంతియుత సమాజ నిర్మాణానికి ఆరోగ్యమే వరప్రసాదమని తెలుసుకుందాం. నేటి తల్లులు, రేపటి తరాలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని బహుమతిగా అందజేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

## భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవం

**ఎన్టీఆర్ డిస్టిక్ ఏప్రిల్ 6** వత్సవాయి మండలం మంగొల్లు గ్రామంలో ఘనంగా జరిగింది మన్నె బ్రహ్మం అధర్వంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పగడాల శ్రీనివాసరావు జండా ఆవిష్కరించారు అసెంబ్లీ కన్వీనర్ మన్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ విశిష్ట మైన పార్టీ అని ముందు దేశం తరువాత పార్టీ చివరగా స్వంతం కోసం అని 47 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం లో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నామని చెప్పారు ఇప్పుడు కేంద్రంలో 2014 నుండి అధికారంలో ఉన్నామని ప్రదాని నరేందర్ మోడీఆధ్వర్యంలో దేశం ప్రగతి పథంలో నడుస్తున్నది అని చెప్పారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మన్నె శ్రీనివాసరావు మండల అధ్యక్షుడు పగడాల శ్రీనివాసరావు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాకాని వెంకటేశ్వరరావు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బొడ్డు మల్లికార్జునరావు మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మన్నె మాధవి మండల ప్రదాన కార్యదర్శి నీలకంఠం రామబ్రహ్మం చినమెదుగపల్లి సొసైటీ చైర్మన్ బొజ్జా కోటేశ్వరరావు



మాజీ మండల అధ్యక్షుడు పాపినేని వీరబాబు మన్నె బ్రహ్మం వెంకటేశ్వరరావు ,సత్యనారాయణ ,వెంకటేశ్వర్లు ,శేషయ్య



తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు తదనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు

# సర్పంచులకు ఘన సన్మానం

**- గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి**

**- మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు**



**రంగారెడ్డి ఏప్రిల్ 7 :** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మాల సర్పంచ్ లకు మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హిమాయత్ నాగర్ లోని ఎం.ఎస్.ఎస్. గార్డెన్, లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని గ్రామాలలో మాల కులానికి చెందిన వ్యక్తులు సర్పంచులుగా ఎన్నుకోబడిన సందర్భంగా మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ, వారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనకు ఎన్నో రోజులుగా గుడికి ,బడికి దూరం చేసిన మనువాద వ్యవస్థ నుండి ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడడానికి రాజ్యాంగా బద్ధంగా హక్కులు కలిపించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలపారు. మీపై నమ్మకం ఉంచి నీకు ఇచ్చిన ఈ బాధ్యతను గ్రామంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కుల, మత, బేధాలు లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకోవాలని ,ప్రస్తుతం రాజ్యాంగ ప్రమాదంలో పడుతుందని దీన్ని కపుడుకోవలని నూతన సర్పంచ్ లకు ,ఉపసర్పంచ్ లకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖుధావన్ పూర్, సర్పంచ్ ఎం.యాదయ్య, ,ఉమ్మెంతల్ సర్పంచ్ జానకి సుభాష్, కండ్లపల్లి సర్పచ్ పవిత్ర అబ్రహం,కడుమూర్ సర్పంచ్ శివశంకర్,కిష్టపూర్ సర్పంచ్ వరలక్ష్మి నర్సిములు, విజయ్, ఉపసర్పంచ్ నగేష్, జపర్ పల్లి, ఉప సర్పంచ్ అంజి, వివిధ గ్రామాల మాల ఉపసర్పంచ్ లు మరియు వార్డుమెంబర్స్ జపర్ పల్లి శ్రీనివాస్,మంచనపల్లి వెంకటయ్య,కంకల్ సురేందర్,,లక్నపూర్ నర్సిములు, వెంకటయ్య,లక్మిదేవ్ పల్లి నవీన్ కుమార్, వివిధ గ్రామాల వార్డ్ సభ్యులకు మాల ఎడ్యుకేషన్ ల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక అధ్యక్షులు ఎన్.నర్సిములు, ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు, కార్యవర్గసభ్యులు రాంచెందర్,శ్రీశైలం,మాల మహానాడు నాయకులు సుల్తాన్ పూర్ వెంకటయ్య, కడుమూర్ రాజు, కిష్టపూర్ రాజు,కోళ్ల యాదయ్య,నారాయణ,లక్నపూర్ యాద య్య, శ్రీనివాస్, జంగయ్య,నర్సిములు,

మీడియా చిలపూర్ రా జు వివిధ గ్రామాల మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక వ్యాపారులపై ప్రత్యేక నిఘా

**- న్యూస్ పేపర్ లో వచ్చే ప్రతికూల వార్తలపై ప్రత్యేక దృష్టి**

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ఏప్రిల్ 7 :** ప్రజా వాణి పిర్యాదులు, ప్రతి రోజు న్యూస్ పేపర్ లో వచ్చే ప్రతికూల వార్తలపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.

సోమవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు అన్ని శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో అధికారులను ఉద్దేశించి కలెక్టర్, మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని, ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖలు సమగ్రంగా పరిశీలించి, వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి ఫిర్యాదులను ఎన్ ఐ సి లో అప్డేట్ చేసి పంపిస్తామన్నారు. లాగిన్ లో చెక్ చేసి మీ శాఖలకు సంబంధించిన దరకాస్తులకు అప్డేట్ చేయాలనీ తెలిపారు. వ్యవసాయం, పంచాయతి రాజ్, (అక్రమ ఇసుకర ాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలి.. ) ఎ డి మైన్స్ , అటవీ శాఖ, ఇంజనీరింగ్ శాఖలు , విద్యుత్, అంగన్వాడి, విద్యా శాఖ, మున్సిపాలిటీలు, ఆర్ అండ్ బి, శాఖలకు సంబంధించిన పెండింగ్ దరకాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇటీవలి కాలంలో ప్రతి రోజు దినపత్రికల్లో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై కూడా ప్రభుత్వం స్పందిస్తోందని, వాస్తవ పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రచురితమైన అంశాలపై సంబంధిత అధికారులు వెంటనే నివేదికలు డి పి ఆర్ ఓ ద్వార పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ మంగి లాల్ , డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, తహ సిల్దార్లు ,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.


# మరో భూసేకరణపై కాంగ్రెస్ కన్ను...

**- ఆందోళనలో రైతులు**

**- ప్రాణం పోయినా మా భూములు ఇవ్వం..**

**- జిల్లా కలెక్టర్, కు బట్లచందారం రైతుల వినతి**





**పరిగి ఏప్రిల్ 7 :** జిల్లాల్లో భూసేకరణ పేరిట రైతుల భూములు గుంజుకోవడమే రేవంత్ సర్కార్ పనిగా పెట్టుకుంది. కాంగ్రెస్ సర్కార్ ఆడుతున్న చెలగాటం... అమా యక రైతులకు శాపంగా మారింది. నిరుపేద రైతుల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నం శరవేగంగా సాగుతున్నది. ఇప్పటికే ఇండస్ట్రియల్ పార్కు పేరిట పరిగి మండలం కాళ్లాపూర్, రాపోలు, గ్రామాల పరిధిలో 1,197 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ విడుదలైంది. భూసేకరణను వ్యతిరేకిస్తూ..భూములు కోల్పోతున్న.. కడ్లాపూర్, రాపోలు, రైతులు, గత 14 రోజులుగా రిలే నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, చేస్తూ ప్రభుత్వ తీరుని వ్యతిరేకిస్తున్నారు. రోజుకోచోట భూసేకరణ నోటిషికేషన్‌తో పేద రైతుల భూములు దౌర్జన్యంగా సేకరించే ప్రయత్నం చేస్తుంది. తమ కుటుంబాలకు ఉన్న ఆధారాన్ని గుంజుకొని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చేతుల్లో పెడితే ఎలా బతకాలి? అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఓ వైపు భూసేకరణకు వ్యతిరేకంగా రెండు గ్రామాల రైతులు, 14 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే. మరో మూడు గ్రామాలపై ప్రభుత్వం భూసేకరణ పిడుగు వేసింది. అక్రమంగా భూసేకరణకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ.. నోటిఫికేషన్ రద్దు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్, కు వినతి పత్రం అందజేసిన బట్లచందారం, గ్రామ రైతులు, అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ని కలిసి తమ గోడు చెప్పుకొని మా భూములను కాపాడాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.

**- దోమ మండలంలో పట్టా భూములపై సర్కార్ కన్ను**

దోమ మండల పరిధిలోని మరో మూడు గ్రామాల్లో ఏకంగా 830 ఎకరాల సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. కొండాయిపల్లి,లో 371.24 ఎకరాల పట్టా భూమి, అంతారెడ్డిపల్లి,లో 209.03 ఎకరాల పట్టా భూమితో పాటు బట్ల చందారం, 235 ఎకరాల పట్టా భూమి, 12.30 ఎకరాల అసైన్డ్ భూముల్ని తీసుకోనున్నట్టు అందులో పేర్కొన్నారు. టీజీఐఐసీ ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ పార్కు కోసం ఈ భూముల్ని సేకరిస్తున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 815.27 ఎకరాల పట్టా భూమిని రైతుల నుంచి తీసుకొని పరిశ్రమలకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. మా ప్రాణాలు పోయినా మా భూములు ఇచ్చేది లేదంటూ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేక విధానంపై రైతులు మండిపడుతున్నారు. మా పట్ట భూముల పోతే మేము రోడ్డు మీద పడతామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎప్పుడు ఏ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు పేరిట భూ సేకరణ పిడుగు పడుతుందోనని రైతులు కంటి మీద కునుకులేకుండా ఆందోళన చెందుతున్నారు. కాగా ఇవేవో మారుమూల ప్రాంతాల్లో ఉన్న భూములు కూడా కావు. సరిగ్గా శంషాబాద్-లగచర్ల రేడియల్ రోడ్డుకు సమీపంలోని భూములు కావడంతో అభివృద్ధి ఫలాలను అనుభవించాల్సిన రైతులు, ఇప్పుడు బజారున పడే దుస్థితి నెలకొన్నది. వాపోయారు.

**- భూ సేకరణను వెంటనే రద్దు చేయాలి..**

**కలెక్టర్ ను కలిసిన రైతులు**

మా జీవనాధారమే మా భూములు వ్యవసాయం చేసుకుంటేనే మా బ్రతుకులు అంటూ.. బోరున విలపిస్తూ.. భూ సేకరణకు సంబంధించి నోటిఫికేషన్లు వెంటనే రద్దు చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్, ను కలిసి రైతుల గోడు వినిపించి వినతి పత్రం ఇచ్చిన బట్ల చందారం గ్రామ రైతులు, అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ని కలిసి మా భూములను కాపాడండి సార్ అంటూ.. వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం రైతులు మాట్లాడుతూ.. మా గ్రామంలో సాగు భూములను గుంజుకొనేందుకు కాంగ్రెస్ సర్కార్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఇండస్ట్రియల్ పార్క్ పేరిట 235 ఎకరాల పట్టాభూమి, 12. 30 ఎకరాల లావణి భూములు, ఉన్నాయి. వాటిని లాక్కొని కంపెనీలు పెడుతారట. మా గ్రామంతోపాటు కొండాయిపల్లి, అనంతరెడ్డిపల్లిలోనూ భూ సేకరణ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. పెద్ద పెద్ద చదువులు చదువుకొని ఉద్యోగాల నోటిఫికేషన్ వేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో ఉన్న కాస్త భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడు కంపెనీల పేరుతో మాకు ఉన్న కాస్త భూమిని తీసుకొని మాకు పొట్ట కొట్టకండి అంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భూములు కోల్పోతున్న..

బట్ల చందారం, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.


# అధిక శాతం మందికి వస్తున్న కండరాల నష్టం, ఎముకల బలహీనత..



దశాబ్దాలుగా వృద్ధాప్యం, కదలిక సామర్థ్యం, ఎముకలు విరిగే ప్రమాదాలపై జరిగిన చర్చల్లో ఎముకల ఆరోగ్యం ప్రధాన స్థానాన్ని ఆక్రవి ంచింది. సాధారణంగా ఏర్పడే బోన్ మినరల్ డెన్సిటీ స్కాన్ల నుంచి ఆస్టియోపోరోసిస్‌పై విస్త త అవగాహన వరకు ప్రధాన దృష్టి ఎము కల బలాన్ని కాపాడటంపైనే నిలిచింది. అయితే తాజా పరిశోధనలు ఈ దృక్పథం పూర్తిగా సరి పోదని సూచిస్తున్నాయి. ఇప్పుడు నిపుణులు తం చూ నిర్లక్ష్యానికి గురయ్యే మరో అంశంపై దృష్టి సారిస్తున్నారు. వయస్సు పెరగడం వల్ల క్రమంగా కండరాల పరిమాణం, బలం తగ్గిపో వడం అనే అంశంపై వారు దృష్టిసారించారు. దీన్నే సార్కోపీనియాగా పిలుస్తున్నారు. దీని వల్ల అంగవైకల్యం, శస్త్రచికిత్స లోపాలు, మెటబాలిక్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇది నిశ్శబ్దంగా అబి .వృద్ధి చెందుతోందని, దీని ప్రభావాలు దీర్ఘక ాలం పాటు ఉంటాయని అంటున్నారు. సమ తుల్యత నుంచి కదలిక వరకు, పెద్ద శస్త్రచికి త్సల తర్వాత కోలుకునే సామర్థ్యం వరకు అన్నింటినీ ఇది ప్రభావితం చేస్తుందని చెబు తున్నారు.రెండూ ఒకే వ్యవస్థగా పనిచే స్తాయి. .ఆర్థోపెడిక్ నిపుణులు ఎముకలు, కండరాలు ఒకే వ్యవస్థగా పనిచేస్తాయని స్పష్టం చేస్తు న్నారు. ఎముకల సమస్యలను మాత్రమే చికిత్స చేయడం, కండరాల ఆరోగ్యాన్ని పట్టించు కోకపో వడం వల్ల కోలుకునే ప్రక్రియ పరిమి తం అవుతుందని, సమస్యలు పెరిగే అవకా శాలు ఎక్కువవుతాయని చెబుతున్నారు. ప్రపం చవ్యాప్తంగా వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా, కూర్చునే జీవనశైలి సాధారణమవుతుండగా, కండరాల నష్టాన్ని ప్రారంభ దశలోనే ఎదుర్కోవడం స్వతంత్ర జీవనాన్ని కాపాడ టానికి, పడిపోవడం నివారించడానికి, మొత్తం జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడానికి అత్య ంత సమర్థవంతమైన వ్యూహాన్ని అనుసరి ంచాల్సిన అవసరం ఉందని అంటున్నారు. కండరాల నష్టం ఎందుకు పెరుగుతున్న సమస ్యగా మారుతోంది అనే అంశంపై ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ శువేందు ప్రసాద్ రాయ్ మాట్లాడుతూ ఆర్థోపెడిక్ సంరక్షణలో తాము సంప్రదాయంగా బ్రిక్స్.. అంటే ఎము కలు, సంధులపై దృష్టి పెట్టామని, ఆస్టియో పోరోసిస్‌ను నివారించేందుకు బోన్ మినరల్ డెన్సిటీని క్రమంగా పరిశీలిస్తూనే ఉన్నామని తెలిపారు. కానీ మార్టర్.. అంటే కండరాల వ్యవస్థను తరచూ నిర్లక్ష్యం చేస్తున్నామని అన్నారు. పట్టించుకోని అంశంగా మారింది.. సార్కోపీనియా అత్యంత ముఖ్యమైన వ్యాధి అని, కానీ పట్టించుకోని అంశంగా మారిందని తెలిపారు. ఇది శస్త్రచికిత్స ఫలితాలు, దీర్ఘకాలిక వైకల్యతను ముందుగా సూచించే సూచిక అని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) ప్రకారం వయస్సుతో వచ్చే కండరాల క్షీణత వృద్ధుల్లో బలహీనతకు, స్వతంత్ర జీవన నష్టానికి ప్రధాన కారణంగా నిలుస్తుందన్నారు. అధ్యయనాలు చెబుతున్నట్లుగా 30 ఏళ్ల తర్వాత ప్రతి దశాబ్దంలో 3 నుంచి 8 శాతం వరకు కండరాల పరిమాణం తగ్గుతుందని తెలిపారు. 60 ఏళ్ల తర్వాత ఈ తగ్గుదల మరింత వేగంగా జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న అవగాహన ప్రకారం ఆస్టియోపోరోసిస్, సార్కోపీనియా ఒకేసారి జరుగుతాయని, పరస్పరం ప్రభావితం చేస్తాయని తెలిపారు. కండరాలు ఎముకల బలాన్ని కాపాడడంలో ప్రత్యక్ష పాత్ర పోషిస్తాయని, కండరాలు ఎముకలకు అంటి ఉంటాయి కాబట్టి కండరాల బలం, వాటి క్రమమైన సంకోచం ఎముకలకు బలం, సాంద్రతను నిలుపుకోవడానికి నేరుగా ప్రేరణ ఇస్తుందని ఆయన వివరించారు.రెండింటికీ దగ్గరి సంబంధం..నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ ప్రకారం కండరాల పరిమాణం తగ్గడం ఎముకల సాంద్రత తగ్గడంతో దగ్గర సంబంధం కలిగి ఉందని తేలింది. ఇది ఎముకలు విరిగే ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ రెండు పరిస్థితులు కలిసినప్పుడు దాన్ని ఆస్టియోసార్కోపీనియాగా పిలుస్తారు. ఎముకల ఆరోగ్యం ముఖ్యమైనదే అయినా శారీరక స్వతంత్రతకు కండరాలే ప్రధాన శక్తి యంత్రం అని డాక్టర్ రాయ్ చెప్పారు. కండరాల నాణ్యత తగ్గిపోవడం, ముఖ్యంగా వాటిలో కొవ్వు చేరడం వల్ల, సంధుల స్థిరత్వం తగ్గి కార్టిలేజ్‌పై ఒత్తిడి పెరుగుతుంది. ఇది ఆస్టియోఆర్థ్రైటిస్ వంటి సమస్యలను వేగవంతం చేస్తుంది. యూరోపియన్ వర్కింగ్ గ్రూప్ ఆన్ సార్కోపీనియా ఇన్ ఓల్డర్ పీపుల్ ప్రకారం సార్కోపీనియాను కేవలం కండరాల పరిమాణంతో మాత్రమే కాకుండా, బలం, పనితీరు తగ్గుదలతో కూడా నిర్వచిస్తారు. ఇవే వైకల్యానికి బలమైన సూచికలు.

కండరాలను బలంగా ఉంచుకోవాలి..ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పెద్దలు వారానికి కనీసం రెండు రోజులపాటు కండరాలను బలపరిచే వ్యాయామాలు చేయాలి.

# ఐబీఎస్ సమస్య ఉన్నవారు ఈ ఆహారాలను తీసుకోవాలి.. జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తాయి..



ఇర్రిటబుల్ బోవెల్ సిండ్రోమ్ (ఐబీఎస్) తో జీవించడం చాలా మందికి అసౌకర్యంగా, అం చనా వేయలేని పరిస్థితిలా అనిపిస్తుంది. ఇది పెద్ద పేగును ప్రభావితం చేసే సాధారణ జీర్ణ సమస్య. సాధారణంగా పొట్ట ఉబ్బరం, కడుపు నొప్పి, గ్యాస్, విరేచనాలు లేదా మలబద్ధకం వంటి లక్షణాలతో ఇది కనిపిస్తుంది. ఐబీఎస్‌కు కచ్చితమైన కారణం ఇంకా పూర్తిగా తెలియకపోయినా ఒత్తిడి, గట్ (జీర్ణాశయం) సెన్సిటివిటీ, కొన్ని ఆహారాలు ఈ సమస్యను మరింత పెంచే అవకాశం ఉంది. అయితే ఈ సమస్యను నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. సరైన ఆహారాలను ఎంపిక చేసుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థను శాంతింపజే యడంతోపాటు వాపులను తగ్గించవచ్చు. ఐబీఎస్‌తో బాధపడేవారు తమ ఆహారంలో చేర్చుకోవాల్సిన కొన్ని ఆహారాల గురించి కూడా నిపుణులు సూచిస్తున్నారు.గ్రీన్ కివి..ఐబీఎస్ అనేది కేవలం కొన్ని ఆహారాలను దూరం పెట్టడం మాత్రమే కాదు. సరైన ఫైబర్, పోషకాలు ఉన్న ఆహారాలు జీర్ణక్రియను సమత ుల్యం చేయడంలో సహాయపడతాయి. కొన్ని ఆహారాలు మల నిర్మాణాన్ని మెరుగుపరచడం, గట్ మజిల్స్‌ను శాంతింపజేయడం, మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించడం వంటి విధంగా పనిచేస్తాయి. ఐబీఎస్ తో బాధపడే వారు తమ ఆహారంలో చేర్చుకోవ ాల్సిన కొన్ని ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఐబీఎస్ నియంత్రణకు గ్రీన్ కివీ పండు మంచి ఎంపికగా నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు రెండు కివీ పండ్లు తినడం వల్ల మల విసర్జన మెరుగుపడటం, మలం మృదువుగా మారడం, పొట్టలో అసౌకర్యం తగ్గడం జరుగుతుంది. ఇందులో ఉన్న సాల్యుబుల్ ఫైబర్ జీర్ణక్రియను సాఫీగా కొనసాగించడంలో సహాయ పడుత ుంది.పెప్పర్‌మింట్ ఆయిల్, ఓట్స్. .పెప్ప ర్‌మింట్ ఆయిల్ కూడా ఐబీఎస్ లక్షణాలను తగ్గించడంలో ఉపయో గపడు తుంది. ఇది యాంటీ స్పాస్మోడిక్‌గా పనిచేసి కడుపు నొప్పి, బ్లోటింగ్‌ను తగ్గిస్తుంది. గట్‌లోని మజిల్స్‌ను రిలాక్స్ చేసి క్రమంగా జీర్ణ సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. పార్టియల్లీ హైడ్రోలైజ్డ్ గ్వార్ గమ్ అనే సహజ ఫైబర్ సప్లిమెంట్ కూడా జీర్ణక్రియను సమ తుల్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ప్రీబయోటిక్‌గా పనిచేసి గట్‌లో మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇతర ఫైబర్‌లతో పోలిస్తే గ్యాస్ సమస్య తక్కువగా ఉండేలా ఇది సహాయపడుతుంది. ఓట్స్ కూడా సులభంగా జీర్ణమయ్యే సాల్యుబుల్ ఫైబర్ మూలంగా పనిచేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఐబీఎస్ లక్షణాలు కొంతవరకు నియంత్రణలో ఉంటాయి.గ్రీన్ బనానా ఫ్లోర్..గ్రీన్ బనానా ఫ్లోర్ (పచ్చ అరటి పిండి)లో రెసిస్టెంట్ స్టార్చ్ అధికంగా ఉంటుంది. ఇది గట్‌లో మంచి బ్యాక్టీరియాకు ఆహారంగా పనిచేస్తూ పొట్ట లోపలి పొర ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కొంతమంది దీన్ని గోధుమ పిండి స్థానంలో కూడా ఉపయోగిస్తుంటారు. గట్ ఆరోగ్యం కోసం ఆహారాలను పూర్తిగా తొలగించడం కాకుండా, సరైన ఆహారాలను సరైన మోతా దులో చేర్చుకోవడం ముఖ్యం. ఒక్కొక్కరి శరీర స్పందన ఒక్కోలా ఉంటుంది కనుక ఐబీఎస్ ఉన్నవారు కొత్త ఫైబర్ సూచిస్తున్నారు.

మంగళవారం, ఏప్రిల్ 07, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# అక్కడి శివుడి దర్శనం ఏడాదికి 5 రోజులే- అది కూడా ప్రాణాలే పణంగా పెట్టి వెళ్తేనే!





: సాధారణంగా గుడి అంటే ఎప్పుడు తెరిచే ఉంటుంది, కదా? కానీ ఒక శివాలయం మాత్రం సంవత్సరంలో కేవలం 5 రోజులు మాత్రమే తెరుచుకుంటుంది! ఆ 5 రోజులు పూజలు అయ్యాక, మళ్లీ తలుపులు మూసేస్తారు. మళ్లీ శివయ్య దర్శనం కావాలంటే ఏడాది ఆగాల్సిందే. ఇంతకు ఈ గుడి ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

**మహా సాహసయాత్ర**
ఏడాదిలో 5 రోజులే దర్శనం! పొరపాటున ఈ 5 రోజుల్లో వెళ్లలేకపోతే మళ్లీ ఏడాది కాలం ఎదురు చూడాల్సిందే! ఎందుకంటే ఈ గుడికి వెళ్లడం అంటే మామూలు యాత్ర కాదు, చాలా పెద్ద సాహసం. అక్కడికి వెళ్లాలంటే గుండె చేతిలో పట్టుకుని అడుగులు వేయాలి. దారిలో చాలా ప్రమాదాలు ఉంటాయి. ఈ దేవాలయాన్ని చేరుకోవడానికి దేవుడిపై భక్తి ఒక్కటే ఉంటే సరిపోదు గుండె నిండా ధైర్యం కూడా ఉండాలి. మరి, ఇంత ముఖ్యమైన ఆ గుడి ఎక్కడుంది?

**అతి ప్రాచీన సలేశ్వరం గుడి**
సలేశ్వరం గుడి శ్రీశైలానికి దగ్గరలో ఉన్న అతి ప్రాచీన శివాలయం. ప్రకృతి రమణీయత మధ్య వెలసి, పురాతన చరిత్ర ఉన్న ఈ పుణ్యక్షేత్రం దట్టమైన నల్లమల అడవుల్లో ఉంది. ఈ శివయ్య దర్శనం అతి దుర్లభమని అంటారు.

**5 రోజులే దర్శనం!**
సలేశ్వరంలో పరమేశ్వరుడు లోయలో ఉన్న ఒక గుహలో శివలింగ రూపంలో ఉంటారు. ఈ ఆలయం ప్రతి సంవత్సరం చైత్ర పౌర్ణమికి రెండు రోజుల ముందు, రెండు రోజుల తరువాత, మొత్తం 5 రోజులు మాత్రమే తెరచి ఉంచుతారు. ఈ 5 రోజులు మాత్రమే శివయ్యను దర్శించుకోవడానికి భక్తులను అనుమతిస్తారు.

**5 రోజులు మాత్రమే ఎందుకు?**
ఈ ప్రాంతం ఎక్కువగా పులులు సంచరించే ప్రదేశం కాబట్టి అడవి నియమాలను అనుసరించి మామూలు రోజుల్లో ఎవరికీ అనుమతి ఉండదు. అందుకే సంవత్సరంలో ఈ 5 రోజులు మాత్రమే భక్తులు వెళ్లడానికి అనుమతిస్తారు. ఈ ఏడాది మార్చి 30 నుంచి ఏప్రిల్ 3 వరకు సలేశ్వరం ఆలయం భక్తుల కోసం తెరచి ఉంటుంది. సలేశ్వరం శివాలయంలో స్థానికంగా ఉండే చెంచులు పూజారులుగా వ్యవహరిస్తారు.

**అత్యంత ప్రమాదంతో కూడిన దారి**
శ్రీశైలం నుంచి సలేశ్వరం దాదాపు 25 కి.మీ. దూరం ఉంటుంది. అయితే ఇందులో కేవలం 20 కి.మీ. మాత్రమే వాహనంలో వెళ్లగలం. అక్కడి నుంచి 5 కి.మీ.లు కచ్చితంగా నడవాలి. ఈ ప్రయాణం అత్యంత ప్రమాదకరం. లోతైన లోయలోకి దిగడం, కొండలు అధిరోహించడంతో మిగిలిన మార్గమంతా ఎంతో కష్టతరంగా ఉంటుంది.

**ప్రమాదాల దారి**
సలేశ్వరంకు చేరుకునే దారి చాలా ప్రమాదకరం. కొన్ని చోట్ల ఒక్క కాలు మాత్రమే పట్టేంత సన్నని దారి ఉంటుంది. ఒక్క అడుగు తప్పినా, యాత్రికులు లోతైన లోయలోకి పడిపోతారు. అందుకే చాలా జాగ్రత్తగా, తలుచుకుంటూ వెళ్లాలి. సలేశ్వరం శివయ్య దర్శనానికి వెళ్లే భక్తులు శ్రమ తెలియకుండా ఉండటానికి "వస్తున్నాం వస్తున్నాం లింగమయ్యో" అంటారు. దర్శనమయ్యాక తిరిగి వెళ్ళేటప్పుడు "పోతున్నాం పోతున్నాం లింగమయ్యో" అని అనుకుంటూ శివయ్య మీద తమ భక్తిప్రపత్తులు చాటుకుంటారు.

**సలేశ్వరంలో చూడదగ్గ అద్భుతాలు**
సలేశ్వరం శివయ్య దర్శనం కోసం వెళ్లే భక్తులకు ఎన్నో కష్టాలకు ఓర్చి, ప్రమాదకర దారిని దాటి లోపలికి వెళ్లగానే కనిపించే సుందరమైన దృశ్యాలు వారు పడ్డ కష్టాన్ని మరిపిస్తాయి. ఎత్తైన కొండల నుంచి కిందకు పడే జలపాతం చూడటానికి చాలా అందంగా ఉంటుంది. ఈ నీరు చుట్టూ ఉన్న ఎన్నో ఔషధాలు, వనమూలికల చెట్ల మీదుగా ప్రవహించి వస్తుంది కాబట్టి, ఈ నీటిలో స్నానం చేస్తే ఆరోగ్యానికి మంచిదని నమ్ముతారు. అందుకే సలేశ్వరం కొండకు మరణించిన వారిని కూడా తిరిగి బ్రతికించే శక్తి ఉందని అంటారు.

**చల్లని గుండం**
జలపాతం కిందకు జాలువారే ప్రదేశంలో ఉన్న చల్లని గుండంలోని నీరు ఎప్పుడు నిలిచి ఉంటుంది. ఆ గుండంలోని నీరు చాలా చల్లగా, స్వచ్ఛంగా ఉంటుంది.

**సలేశ్వరం ఎలా చేరుకోవాలి?**
హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే దారిలో మన్ననూర్ అనే ఊరు వస్తుంది. మన్ననూర్ దాటాక, కొద్ది దూరం వెళ్తే సలేశ్వరం అని బోర్డు కనిపిస్తుంది. అక్కడ నుంచి 10 కి.మీ.లు లోపలికి వెళ్తే అక్కడ వాహనాలు ఆపే చోటు బేస్ క్యాంప్ ఉంటుంది. అక్కడి నుంచి 5 కి.మీ.లు నడిస్తే గుడి దగ్గరకు చేరుకోవచ్చు. మార్చి 30, సోమవారం నుంచి భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. ఈ 5 రోజులలో ఒకసారి ఆ లింగమయ్య స్వామిని దర్శించుకోవడానికి మనం కూడా ప్రయత్నించి తిరుగులేని మధురానుభూతిని సొంతం చేసుకుందాం.

**ఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# రావిచెట్టు, తులసి, నవగ్రహాలకు ప్రదక్షిణలు- శనివారం ఇలా చేస్తే అనేక లాభాలు!





జాతకరీత్యా శని దోషాలు ఉన్నా లేకపోయినా ప్రతి శనివారం కొన్ని ప్రత్యేక పరిహారాలు పాటించడం వల్ల జీవితం ఎలాంటి ఒడుదొడుకులు లేకుండా సాఫీగా సాగి పోతుందని పండితులు చెబుతున్నారు. హిందూ ధర్మశాస్త్రం ప్రకారం దైవానికి, పవిత్ర మొక్కలకు ప్రదక్షిణలు చేయడం సంప్రదాయం. ఇందులో ఇటు ఆధ్యాత్మిక శక్తితో పాటు అటు ప్రకృతి పరిరక్షణ అనే సూత్రం కూడా ఇమిడి ఉంది. ప్రతి శనివారం ముఖ్యంగా కొన్ని దైవ స్వరూపాలకు, పవిత్ర మొక్కలకు ఈ విధంగా ప్రదక్షిణాలు చేస్తే జీవితంలో ఉన్న అన్ని చికాకులు పోతాయి. అవేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.శనివారం విష్ణు స్వరూపంశని ారం సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు అంశం అయిన శ్రీ వేంకటేశ్వర స్వామికి ఎంతో ఇష్టమైన రోజు. అయితే ఈ రోజు కొన్ని పనులు చేస్తే గ్రహ దోషాలు తొలగి పోవడంతో పాటు మనం తెలిసి తెలియక చేసిన పాపాలు కూడా నశిస్తాయి. అలాగే సకల సంపదలు, సుఖసంతోషాలు సొంతమవుతాయని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతున్నారు. అవేంటో చూద్దాం.ఏడుకొండల వెంకన్నకు ఏడు ప్రదక్షిణాలుఏడుకొండల వేంకటేశ్వర స్వామికి ప్రతి శనివారం 7 ప్రదక్షిణాలు చేస్తే ఎంత కష్టమైన పని అయినా సులభంగా పూర్తవుతుందని విశ్వాసం. ఇలా ప్రతి శనివారం చేసేవారి అదృష్టానికి తిరుగుండదు.రావి చెట్టురావి చెట్టుకి ప్రతి శనివారం మూడు ప్రదక్షిణాలు చేయడం లక్ష్మీ ప్రదం. రావిచెట్టు కింద నువ్వుల నూనెతో దీపారాధన చేస్తే ముక్కోటి దేవతల ఆశీర్వాదం దక్కుతుందని నమ్మకం. అందుకే ప్రతి శనివారం రావిచెట్టు భప్రదం.హనుమంతుడుశనివారం కేవలం గోవిందుడికే కాదు హనుమంతుడికి కూడా ఎంతో ఇష్టమైన రోజు. అయితే జీవితంలో ఎందుకు అనుభవిస్తున్నామో తెలియని బాధలు, తీరని కోరికలు, అనారోగ్య సమస్యలు కనుక వేధిస్తుంటే హనుమంతుడికి 11 ప్రదక్షిణాలు చెయ్యాలి. ఇలా ఆంజనేయస్వామికి ప్రదక్షిణాలు చేయడం వల్ల హనుమ అనుగ్రహంతో కార్యసిద్ధి, శత్రుజయం కలుగుతాయి. అదృష్టం మీ వెంటే ఉంటుంది.నవగ్రహాలకు ప్రదక్షిణాలుమన పురాణాల ప్రకారం నవగ్రహాలు అత్యంత శక్తివంతమైనవి. గ్రహదోషాలతో ఇబ్బందులు పడే వారు ప్రతి శనిఎజీవితంలో ఉన్న అన్ని చికాకులు పోతాయి. అవేంటో ఈ కథనంలోం నవగ్రహాలకు 9 ప్రదక్షిణాలు చేయడం వల్ల అనేక సమస్యలు తొలగుతాయి. విద్య, వ్యాపారం, ఆర్థిక సమస్యలు, అనారోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు వంటి ఈతి బాధల నుంచి ఉపశమనం లబిప్రదక్షిణాలు శివమహాపురాణం ప్రకారం శివుడికి సోమవారంతో పాటు శనివారం కూడా ప్రీతికరం. శనివారం శివునికి ప్రదక్షిణాలు చేస్తే సకల గ్రహ దోషాలు తొలగుతాయని విశ్వాసం. ఎందుకంటే నవగ్రహాలనే కవచంగా ధరించిన భోళా శంకరుని ఆశ్రయిస్తే ఎంతటి గ్రహ మొక్కసనాతన ధర్మం పాటించే ప్రతి ఇంట్లో తులసి మొక్క తప్పకుండా ఉంటుంది. హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం తులసి మొక్కని పూజిస్తే ఈ జన్మలో ఉన్న పాపాలే కాకుండా ఏడేడు ఏ ఇంట తులసి మొక్క నిత్యం పూజలందు కుంటుందో ఆ ఇంటికి ఎప్పుడు రక్షగా తులసీదేవి తల్లి వలే కాపాడుతుంది. అందుకే ప్రతి శనివారం తులసి మొక్కకు 3 ప్రదక్షిణాలు చేస్తే ఎంతటి గ్రహదోషాలైనా తొలగుతాయని పరిహారాలు పాటించి సుఖమయంగా జీవితాన్ని గడుపుదాం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# తెల్ల వెంట్రుకలతో బాధపడుతున్నారా? - ఈ ఇంటి చిట్కాలు పనికొస్తాయట!



: ప్రస్తుతం చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ బాధిస్తున్న సమస్యల్లో జుట్టు తెల్లబడటం ఒకటి. ఇందుకు పోషకాహార లోపం, వాతావరణ కాలుష్యంతోపాటు ఇంకా చాలా రకాల కారణాలే ఉన్నాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఇంట్లో లభ్యమయ్యే కొన్ని పదార్థాలను వినియోగించడం ద్వారా ఈ సమస్యను కొంత వరకు అరికట్టవచ్చని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ఉసిరి రసం : ఉసిరికాయల నుంచి తీసిన రసాన్ని తాగడం ద్వారా జుట్టు తెల్లబడకుండా ఉండటమే కాదు, జుట్టు రాలడం, చివర్లు చిట్లడం వంటి సమస్యలు సైతం తగ్గుముఖం పడతాయంటున్నారు నిపుణులు. ఈ రసం వల్ల ఆరోగ్య సంబంధిత సమస్యల నుంచి సైతం చక్కని ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడం, నెరవడాన్ని నివారించడం, జుట్టు రాలడాన్ని అరికట్టడం వంటి అనేక చికిత్సా ప్రయోజనాలకు ఉసిరి ప్రసిద్ధి చెందిందని జీశీబతీఋశ్రీ శీట ాాఎబతీజవఋ ఖఅస ×త్‌వస్త్రతీఫ్‌వస వీవఎఅఋశ్రీ ాఎఆవవఅఎవం ప్రచురించింది. స్వేచ్ఛగా జీవించేందుకే ఎక్కువ ప్రాధాన్యం – "జెన్? జెడ్" కొత్త బాటలు ఇవే!డికాక్షన్?తో : ఉసిరికాయల్ని నీటిలో నానబెట్టాలి. తర్వాత అందులో చెంచా యూకలిప్టస్ ఆయిల్ (నీలగిరి తైలం) కలిపి రాత్రంతా పక్కన పెట్టుకోవాలి. మరుసటి ఉదయాన్నే ఈ మిశ్రమంలో కొద్దిగా నిమ్మరసం, పెరుగు, ఒక గుడ్డు కూడా వేసుకుని బాగా కలుపుకోవాలంటున్నారు నిపుణులు. దీన్ని తలకు ప్యాక్?లా వేసుకుని 15–20 నిమిషాల పాటు ఆరనివ్వాలట. తర్వాత గోరువెచ్చని నీటితో హెడ్?బాత్ చేయాలని సూచిస్తున్నారు. ఈ విధంగా తరచూ చేయడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుందని సలహా ఇస్తున్నారు.పెరుగుతో : కొద్దిగా కరివేపాకులను తీసుకుని మెత్తగా చేసుకోవాలట. అందులో, పావుకప్పు పెరుగు వేసి బాగా కలుపుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మిశ్రమాన్ని జుట్టుకు కుదుళ్ల నుంచి చివర్ల వరకు బాగా పట్టించాలని అంటున్నారు. 15 నిమిషాల నుంచి అరగంట ఆరనిచ్చిన తర్వాత తలస్నానం చేయాలని సలహా ఇస్తున్నారు. ఇది మన పూర్వికుల నుంచి పాటిస్తున్న చక్కని పద్ధతి అని వివరిస్తున్నారు.
జామ ఆకులతో : కొన్ని జామ ఆకులు తీసుకుని.. వాటిని మెత్తని ముద్దలా చేసుకోవాలి. దీన్ని కేశాలకు అప్లై చేసుకుని కాసేపు ఆరనిచ్చి తర్వాత తలస్నానం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.కొబ్బరినూనె : కొద్దిగా కొబ్బరినూనె తీసుకుని అందులో చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో కేశాలను బాగా మర్దన చేసుకోవాలంటున్నారు నిపుణులు. 15 –30 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలని చెబుతున్నారు. కొబ్బరి నూనె, నిమ్మరసం మిశ్రమం జుట్టుకు పోషణను అందించడానికి, స్కాల్ప్‌ను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుందని ాజూజూశ్రీఅఎఫ్‌అశీఅం ప్రచురించింది.ఇవి కూడా :ఆముదాన్ని కురులకు పట్టించి మృదువుగా మర్దన చేయాలి. 30 నిమిషాల పాటు ఆరనిచ్చి తర్వాత శుభ్రం చేసుకోవాలి.
వేపనూనెను కూడా ఇందుకు ఉపయోగించవచ్చు.ఉసిరిపొడి, బాదం నూనె, శీకాకాయ ఇవన్నీ జుట్టు ఆరోగ్యానికి మేలు చేసేవే అని నిపుణులు చెబుతున్నారు.అయితే, ఈ టిప్స్ సహజసిద్ధమైనవే అయినప్పటికీ, వ్యక్తిగతంగా ఎవరికి వారు తమ జుట్టు తత్వానికి సరిపడతాయో లేదో పరిశీలించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అవసరమైతే ఆయా పదార్థాలను వాడే ముందు సంబంధిత వైద్యులను సంప్రదించి, సందేహాలను నివృత్తి చేసుకోవడం మంచిదంటున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఇలాంటి బంధాలను వదులుకుంటేనే మంచిదట - నిపుణుల సూచనలు ఇవే!



బ్రేకప్', 'విడాకులు' పదం ఏదైనా భాగస్వామితో బంధాన్ని తెంచుకున్నామని తెలియజేసేవి. ఇలా ఒక బంధం నుంచి బయటికి వచ్చినప్పుడు తీవ్రమైన భావోద్వేగాలకు లోనవడం సాధారణమే. అయితే, మనకు వేదన మిగిల్చి, మన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే బంధాల నుంచి బయటికొచ్చాక బాధపడాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. పైగా ఇలాంటి బంధాలను తెంచుకోవడం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!తప్పు లేకపోయినా ఎందుకు మాట పడాలి? : 'నీకు ఏ పనీ చేతకాదు', 'చేసే పనైనా సరిగ్గా చేయవు' ఇలాంటి నిరుత్సాహపూరిత మాటలు చాలా మంది దంపతులు అనుకున్నప్పుడు వింటుంటాం. ఈ క్రమంలో కొంతమంది అప్పటికి అలా మాట్లాడినా, తర్వాత తమ తప్పు తెలుసుకొని భాగస్వామికి క్షమాపణ చెబుతారట. మరికొందరు మాత్రం అదే పనిగా భాగస్వామిని విమర్శిస్తూనే ఉంటారు. ఒక్కోసారి ఈ విమర్శల వల్ల బాధితులు ఆత్మన్యూనతకు గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి, అలాంటి వ్యక్తులకు దూరమవడం మంచిదేనంటున్నారు. దీని వల్ల తప్పు లేకపోయినా పదేపదే మాటలు పడాల్సిన అవసరం ఉండదని చెబుతున్నారు. తద్వారా కోల్పోయిన ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పెంపొందించుకోవచ్చని తెలియజేస ్తున్నారు."కర్లీ హెయిర్?"తో ఇబ్బంది పడుతున్నారా? – ఈ టిప్స్? పాటిస్తే బెటర్!?అసూయ పడుతున్నారా? : మీరు ఉన్నత స్థాయికి వెళ్లే కొద్దీ మీ భాగస్వామి మీపై అసూయ పడచ్చు. తద్వారా తమనెక్కడ వదిలి వెళ్తారోనని వారు అనుక్షణం అభద్రతకు లోనై మిమ్మల్ని ఇబ్బంది పెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మీరు కెరీర్‌తోపాటు వ్యక్తిగతంగానూ పలు సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, మీ భాగస్వామిని మార్చుకోగలిగితే సరే సరి, లేదంటే అలాంటి వారికి దూరంగా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.అనుమానం : ప్రతి చిన్న విషయానికీ భాగస్వామిని అనుమానించే వారు కొంతమంది ఉంటారు. దీనివల్ల సంసారంలో కలతలు తప్ప సంతోషాలకు చోటు ఉండదంటున్నారు నిపుణులు. కాబట్టి, అలాంటి వాళ్లతో ఉంటూ ఆత్మాభిమానాన్ని చంపుకోనవసరం లేదని సూచిస్తున్నారు. అలాంటి అనుబంధం నుంచి బయటికొచ్చి మిమ్మల్ని మీరు నిరూపించుకోగలిగితే, ఏదో ఒక రోజు వాళ్లే తమ తప్పు తెలుసుకొని మిమ్మల్ని క్షమాపణ కోరచ్చని పేర్కొంటున్నారు.ఆ హక్కు వారికి లేదు : కొంతమంది జీవితాల్లో చేసే పని, వేసుకునే దుస్తులు, తయారయ్యే విధానం.. వంటి విషయాల్లోనూ నిబంధనలు ఉంటాయి. ఇలాంటి భాగస్వామిని ఎదుర్కోవడం ప్రతీ క్షణం సవాలే అని నిపుణులు చెబుతున్నారు. అదే ఆ బంధం నుంచి తప్పుకుంటే మీకు నచ్చినట్లుగా మీరు నడుచుకోవచ్చని అంటున్నారు. చక్కటి కెరీర్‌కూ బాటలు వేసుకోవచ్చని సూచిస్తున్నారు. ఏ విషయంలోనైనా మీ స్వేచ్ఛను హరించే హక్కు, మీపై కట్టుబాట్లు విధించే అధికారం ఎవరికీ లేదని పేర్కొంటున్నారు.ఎతారట. మరికొందరు మాత్రం అదే పనిగా భాగస్వామిని విమర్శిస్తూనే ఉంటారు. ఒక్కోసారి ఈ విమర్శల వల్ల బాధితులు ఆత్మన్యూనతకు గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి, అలాంటి వ్యక్తులకు దూరమవడం మంచిదేనంటున్నారు. దీని వల్ల తప్పు లేకపోయినా పదేపదే మాటలు పడాల్సిన అవసరం ఉండదని చెబుతున్నారు. తద్వారా కోల్పోయిన ఆత్మవిశ్వాసాన్ని తిరిగి ెపం పొం దిం చ ు కో వ చ ్చ ని తెలియజేస్తున్నారు."కర్లీ హెయిర్?"తో ఇబ్బంది పడుతున్నారా? – ఈ టిప్స్? పాటిస్తే బెటర్!?అసూయ పడుతున్నారా? : మీరు ఉన్నత స్థాయికి వెళ్లే కొద్దీ మీ భాగస్వామి మీపై అసూయ పడచ్చు. తద్వారా తమనెక్కడ వదిలి వెళ్తారోనని వారు అనుక్షణం అభద్రతకు లోనై మిమ్మల్ని ఇబ్బంది పెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మీరు కెరీర్‌తోపాటు వ్యక్తిగతంగానూ పలు సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, మీ భాగస్వామిని మార్చుకోగలిగితే సరే సరి, లేదంటే అలాంటి వారికి దూరంగా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.అనుమానం : ప్రతి చిన్న విషయానికీ
ఒకసారి అనుబంధంలో దెబ్బతిన్నాక, దానిపై నమ్మకం కోల్పోవడం మానవ స్వభావం. అయితే, ఈ సమయంలో మిమ్మల్ని మీరుగా గుర్తించి, మీకు గౌరవమిచ్చే వ్యక్తి తారసపడితే వారితో జీవితాన్ని పంచుకోవడంలో తప్పు కాదంటున్నారు నిపుణులు. ఇలా రెండోసారి కొత్త జీవితం మొదలుపెట్టాక గత అనుభవాలను గుర్తుచేసుకోవద్దని చెబుతున్నారు. దీని నుంచి బయటపడి భవిష్యత్తుపై దృష్టి పెడితే ఇటు వ్యక్తిగతంగా, అటు వృత్తిపరంగా ఉన్నతి సాధించచ్చని తెలియజేస్తున్నారు.వీటితో పాటు స్వీయ ప్రేమను పెంచుకుంటే లైఫ్?లో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సులభంగా అధిగమించచ్చని సలహా ఇస్తున్నారు. అయితే,

# ప్రపంచ రికార్డును కోల్పోయిన టిమ్ డేవిడ్..!



ఆర్సీబీ విధ్వంసకర ప్లేయర్ టిమ్ డేవిడ్ సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో అదరగొట్టాడు. కేవలం 25 బంతుల్లోనే 70 రన్స్ చేసి ఆకాశమే హద్దుగా చెలరేగాడు. టిమ్ విధ్వంసంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 250 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో సీఎస్‌కే 19.4 ఓవర్లలో 207 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఆర్సీబీ 43 పరుగుల తేడాతో గెలుపొందింది. అయితే టిమ్ డేవిడ్ ఒక్క పరుగు తేడాతో ప్రపంచ రికార్డును కోల్పోయాడు. పురుషుల టీ20 క్రికెట్‌లో 15వ ఓవర్ తరువాత బ్యాటింగ్‌కు వచ్చి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడి రికార్డు డానియల్స్ సామ్స్ పేరిట ఉంది. అతడు 2022లో ససెక్స్‌పై 71 పరుగులు చేశాడు. తాజాగా టిమ్ డేవిడ్ 70 పరుగులు చేశాడు. అద్భుత ప్రదర్శన చేసినందుకు గానూ టిమ్ డేవిడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అవార్డును తీసుకున్న తరువాత అతడు మాట్లాడుతూ.. రజత్ పాటిదార్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. నిజం చెప్పాలంటే ప్రస్తుతం నేను ఎంతో సంతోషంగా ఉన్నాను. ఇలా ప్రతి రోజు జరగదు. ఇక కెప్టెన్ రజత్ పాటిదార్ అద్భుతంగా ఆడుతున్నాడు. అతడు ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి తీసుకువస్తున్నాడని డేవిడ్ అన్నాడు. ఇక తాను వివిధ స్థానాల్లో బ్యాటింగ్ చేయడం గురించి మాట్లాడుతూ.. తాను అదృష్టవంతుడినని చెప్పుకొచ్చాడు. తన ఆటను ఎక్కువగా మార్చకుండా ఆడేస్తున్నానని అన్నాడు. ఎక్కువ సేపు బ్యాటింగ్ చేసేందుకు అవకాశం ఉంది. సహచరులు, మేనేజ్‌మెంట్ నుంచి అద్భుతమైన మద్దతు ఉందన్నాడు.

# ధోనీ ఇక ఐపీఎల్‌లో ఎంట్రీకి సిద్ధం

2026 ఐపీఎల్‌లో వరుస ఓటములతో తీవ్ర నిరాశ ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్‌కు కాస్త ఊరటనిచ్చే వార్త బయటకు వచ్చింది. మోకాలి గాయంతో ఐపీఎల్ ప్రారంభానికి ముందే రెండు వారాలు ఆటకు దూరమైన స్టార్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ కమ్‌బ్యాక్ గురించి కీలక అప్డేట్ వచ్చింది. గాయం నుంచి కోలుకుంటున్న ధోనీ ఇప్పటికే నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇక ఫిట్‌నెస్ టెస్టు ఇచ్చేందుకు ధోనీ సిద్ధమైనట్లు చెన్నై క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. గాయం నుంచి కోలుకుంటున్న ధోనీ ఇక ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చేందుకు ధోనీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు ధోనీకి ఫిట్‌నెస్ జరగనునుంది. అది కూడా ఒకట్రెండు రోజుల్లో ఈ టెస్టు పూర్తయ్యే ఛాన్స్ ఉంది. అతడు వీలైనంత త్వరగా ఫిట్‌నెస్ క్లియర్ చేసుకొని మైదానంలో అడుగుపెట్టాలని అభిమానులు కోరుకుంటున్నారు. చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో తమ తదుపరి మ్యాచ్ దిల్లీ క్యాపిటల్స్‌తో ఆడనుంది. ఏప్రిల్ 11 (శనివారం) ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ ఉండనుంది. దీంతో ఈ మ్యాచ్‌లోనే ధోనీని తీసుకొచ్చేలా చెన్నై మేనేజ్‌మెంట్ ఏర్పాట్లు చేస్తుంది. అయితే ధోనీ ఇప్పటికే నెట్స్‌లో ప్రాక్టీస్ మొదలు పెట్టేశాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అందులో ధోనీ కంఫర్ట్‌గా కనిపించాడు. దీంతో అతడు ఆర్సీబీతో మ్యాచ్‌లోనే ఎంట్రీ ఇస్తాడని ఫ్యాన్స్ భావించారు. కానీ, ధోనీ విషయంలో సీఎస్కే జట్టు యాజమాన్యం ఎటువంటి రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేదని, అతడిని మైదానంలో దింపే విషయంలో అసలు తొందరపడకూడదని మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అందుకే తొలి మూడు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ధోనీ రెండు వారాలు దూరం కానున్నాడని ఈ సీజన్ ప్రారంభానికి ముందే సీఎస్కే ప్రకటించడంతో ఫ్యాన్స్ ఆందోళన చెందారు. కానీ, అదే సమయంలో సంజు శాంసన్ జట్టులోకి రావడం, కుర్రాళ్లతో నిండిన ఫ్రాంచైజీ కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. కానీ అంచనాలను తలకిందులు చేస్తూ సీఎస్కే గత మూడు మ్యాచ్‌ల్లో చూపించిన ప్రదర్శన అభిమానులకు నిరాశ కలిగిస్తుంది. తొలి మ్యాచ్‌లో రాజస్థాన్‌తో ఓడగా, ఇటీవల పంజాబ్ కింగ్స్, తాజాగా ఆర్సీబీ జట్లపై పరాజయం చవిచూసింది. మరి ఇప్పటికైనా చెన్నై ఓటముల బాట వీడి గెలుపు ట్రాక్ ఎక్కాలని అభిమానులు కోరుకుంటున్నారు. ధోనీతోపాటు జట్టు యంగ్ ఆటగాడు డివాల్డ్ బ్రెవిస్ కూడా సీజన్‌కు దూరమయ్యాడు. పక్కటెముకల గాయం కారణంగా ప్రారంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే ఇప్పుడు బ్రెవిస్ కోలుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే దిల్లీతో మ్యాచ్‌లో అతడిని బరిలో దించేందుకు జట్టు మేనేజ్‌మెంట్ ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు కోచ్ ఫ్లెమింగ్ వెల్లడించారు. ఇక ధోనీ, బ్రెవిస్ రాకతో జట్టులో కొత్త జోష్ రావడం పక్కా!



# ప్రశాంత్ వీర్‌ను వినియోగించుకోని చెన్నై



ఐపీఎల్ 2026 సీజన్లో 5 సార్లు ఛాంపియన్ అయిన సీఎస్కే పరిస్థితి దారుణంగా తయారైంది. ఆడిన మొదటి మూడు మ్యాచ్‌ల్లోనూ ఓటమి పాలై పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానానికి పడిపోయింది. ఎంఎస్ ధోనీ లేని స్పష్టంగా కనిపిస్తుండగా.. కొత్త కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వ లోపాలు, నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా రూ.14.2 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన ఆల్‌రౌండర్ ప్రశాంత్ వీర్‌ను జట్టు సరిగ్గా ఉపయోగించుకోకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రవీంద్ర జడేజా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు వెళ్లడంతో అతని స్థానాన్ని భర్తీ చేస్తాడని భావించి ఉత్తరప్రదేశ్‌కు చెందిన అన్‌క్యాప్డ్ ప్లేయర్ ప్రశాంత్ వీర్‌ను భారీ ధరకు సీఎస్కే దక్కించుకుంది. అయితే గత రెండు మ్యాచ్‌ల్లోనూ ప్రశాంత్ వీర్‌కు బౌలింగ్ ఇచ్చేందుకు రుతురాజ్ గైక్వాడ్ సుముఖత చూపలేదు. పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 210 పరుగుల భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ఛేదిస్తున్నా ప్రశాంత్ చేత ఒక్క ఓవర్ కూడా వేయించలేదు. ఆదివారం ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో బౌలర్లు దారుణంగా పరుగులు సమర్పించుకుంటున్నా రుతురాజ్ గైక్వాడ్ ప్రశాంత్ వీర్‌ను బౌలింగ్ వైపు చూడనివ్వలేదు. ఈ పరిస్థితి కేకేఆర్ స్టార్ ప్లేయర్ కామెరూన్ గ్రీన్ ఉదంతాన్ని గుర్తుకు తెస్తోంది. రూ.25.20 కోట్లు పెట్టి కామెరూన్ గ్రీన్‌ను కొనుగోలు చేసినా కేకేఆర్ అతడిని బౌలర్‌గా వాడుకోవడం లేదు. అయితే కామెరూన్ గ్రీన్ విషయంలో గాయం కారణంగా క్రికెట్ ఆస్ట్రేలియా నుంచి క్లియరెన్స్ లేదని స్పష్టత ఉంది. కానీ ప్రశాంత్ వీర్ విషయంలో ఎలాంటి గాయం సమస్యలు లేవు. అయినప్పటికీ ఓ స్పెషలిస్ట్ స్పిన్ ఆల్‌రౌండర్‌ను కేవలం బ్యాటర్‌గా మాత్రమే ఆడించడం సీఎస్కే వ్యూహాత్మక తప్పిదమని విశ్లేషకులు భావిస్తున్నారు. వరుసగా మూడు ఓటములు ఎదురైన నేపథ్యంలో సీఎస్కే యాజమాన్యం తమ వ్యూహాలను పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

# మానసికంగా కుంగిపోయా...?

## రిటైర్మెంట్‌పై అశ్విన్ సెన్సేషనల్ కామెంట్స్!

చెన్నై సూపర్ కింగ్స్ మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన ఐపీఎల్ రిటైర్మెంట్‌పై సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. 2025 ఐపీఎల్ సమయంలో తాను మానసికంగా అలసిపోయానని లేదంటే లీగ్‌లో మరికొంత కాలం ఆడి ఉండేవాడినని అశ్విన్ పేర్కొన్నాడు. తాజాగా చెన్నై- ఆర్సీబీ మధ్య జరిగిన మ్యాచ్‌ను తన యూట్యూబ్ ఛానెల్‌లో మాజీ క్రికెటర్ విమల్ కుమార్‌తో అశ్విన్ విశ్లేషించాడు. ఈ మేరకు ఈ వ్యాఖ్యలు చేశాడు.'నేను ఈ మ్యాచ్ (ఆర్సీబీ-సీఎస్కే)ను న్యూట్రల్ పాయింట్ ఆఫ్ ది వ్యూలోనే చూశాను. కానీ, ఒక్క విషయం గుర్తుపెట్టుకోవాలి. గత సీజన్ చెన్నైకి కలిసిరాలేదు. అది వ్యక్తిగతంగా నాకు కూడా తీవ్రంగా నిరాశ కలిగించింది. ఆ సమయంలో నేను ఇంకా మరిన్ని సీజన్లు ఆడగలను అనిపించింది. కానీ, నేను ఎమోషనల్‌గా అలసిపోయాను. అందుకే ఇకపై ఆడకూడదని నిర్ణయం తీసుకున్నాను' అని అన్నాడు. ఒకవేళ గత సీజన్ సీఎస్కేకు బాగా జరిగి ఉంటే ఈ సీజన్‌లో బరిలోకి దిగేవాడివా అని విమల్ అడిగాడు. దీనికి అశ్విన్, 'నేను ఆ విషయం గురించి మాట్లాడాలనుకోవడం లేదు. అది మానసికంగా కలవరపెడుతుంది. నా పరంగా ఆ సీజన్ నన్ను బాగా నిరాశ పర్చింది. అందుకే ఇక ఆడకూడదు అనుకున్నా. దీనిపై నేను చర్చించుకున్నాను. అయితే నా ఐపీఎల్ కెరీర్ చెన్నైతోనే మొదలైంది. ఈ కెరీర్‌ను నా సొంత



సిటీలో చెన్నైతోనే ముగించాలనుకున్నా. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా' 'అలాగే నేను రిటైర్ అయిపోతే ఫ్రాంచైజీకి కూడా నా వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు. నన్ను జట్టులో రిటైన్ చేసుకోవాలా లేదా వదిలేయాలా అనే కన్‌ఫ్యూజన్ ఉండదు. నేను రిటైరైతే సీఎస్కేకు రూ.10 కోట్లు మిగులుతాయి. ఆ డబ్బుతో వేలంలో మరికొంతమంది ప్లేయర్లను కొనుగోలు చేసి జట్టును బలంగా చేసుకోవచ్చని ఆలోచించాను' అని అశ్విన్ తన రిటైర్మెంట్ వెనకున్న కారణాన్ని వెల్లడించాడు. కాగా, అశ్విన్ 2024లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. ఆ తర్వాత 2025 ఐపీఎల్‌లో సీఎస్కే తరఫున ఆడాడు. 2025 మెగా వేలంలో అశ్విన్‌ను చెన్నై రూ.9.75 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. ఆ సీజన్‌లో అశ్విన్‌కు తక్కువ అవకాశాలు లభించాయి. మొత్తం 14 మ్యాచ్‌ల్లో అశ్విన్ 9 మ్యాచ్‌ల్లోనే బరిలోకి దిగాడు. ఏడు వికెట్లు తీశాడు. ఇక అదే ఏడాది ఆగస్టులో ఐపీఎల్‌కు కూడా రిటైర్మెంట్ ఇస్తున్నట్లు ప్రకటించి షాకిచ్చాడు. ఇక అశ్విన్ 2009లో చెన్నై తరఫునే ఐపీఎల్ కెరీర్ ప్రారంభించాడు. కెరీర్ మొత్తంలోచెన్నై, పుణె, పంజాబ్, దిల్లీ, రాజస్థాన్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 17ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో అశ్విన్ మొత్తం 239 మ్యాచ్‌ల్లో 201 వికెట్లు పడగొట్టాడు. ఇక ప్రస్తుత సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఇంకా పాయింట్ల ఖాతా తెరవలేదు. ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌లు ఆడగా మూడింట్లోనూ సీఎస్కే ఓడిపోయింది. తొలుత రాజస్థాన్‌తో మ్యాచ్‌లో ఓటమి చెందగా, తర్వాత వరుసగా పంజాబ్ కింగ్స్, ఆర్సీబీ జట్లపై పరాజయం చవిచూసింది. దీంతో పాయింట్ల పట్టికలో సీఎస్కే 10వ స్థానానికి పడిపోయింది. ఇక ఏప్రిల్ 11 (శనివారం) చెన్నై నాలుగో మ్యాచ్ ఆడాల్సి ఉంది. సొంతగడ్డపై దిల్లీ క్యాపిటల్స్‌తో సీఎస్కే ఆడనుంది. ఈ మ్యాచ్‌లోనైనా విజయం సాధించి టోర్నీలో బోణీ కొట్టాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# భువనేశ్వర్ కుమార్ సరికొత్త రికార్డు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో ఒక అద్భుతమైన మైలురాయి నమోదైంది. 'స్వింగ్ కింగ్'గా పేరొందిన భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఆదివారం రాత్రి ఎం. చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో భువీ ఈ అరుదైన ఘనతను సాధించారు. ఐపీఎల్ చరిత్రలో 200 వికెట్ల మార్కును అందుకున్న తొలి భారతీయ వేగవంతమైన బౌలర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన హై-వోల్టేజ్ పోరులో భువనేశ్వర్ కుమార్ తన పాత ఫామ్‌ను గుర్తుకు తెచ్చారు. ఈ మ్యాచ్‌లో ఆయన 3 కీలక వికెట్లు పడగొట్టి చెన్నై బ్యాటింగ్ వెన్నెముకను విరిచారు. ముఖ్యంగా పవర్‌ప్లేలో తన స్వింగ్‌తో బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన భువీ, ఐపీఎల్‌లో తన 200వ వికెట్‌ను సాధించి స్టేడియంను హోరెత్తించారు. ఈ ఘనత సాధించిన సమయంలో మైదానంలోని ఆటగాళ్లు, ప్రేక్షకులు ఆయనకు ఘనంగా అభివాదం చేశారు. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 200 వికెట్ల మార్కును దాటిన బౌలర్లు చాలా తక్కువ మంది ఉన్నారు. యుజువేంద్ర చహల్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉండగా, భువనేశ్వర్ కుమార్ ఇప్పుడు ఈ ఎలైట్ క్లబ్‌లో చేరారు. అయితే, ఒక పేసర్‌గా ఈ మైలురాయిని అందుకోవడం భువీకి దక్కిన ప్రత్యేక గౌరవం. గతంలో లసిత్ మలింగ (170) వంటి దిగ్గజ పేసర్లు కూడా ఈ మార్కును అందుకోలేకపోయారు. భువనేశ్వర్ కుమార్ కెరీర్‌లో మెజారిటీ భాగం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతోనే సాగింది. ఎన్నో ఏళ్లపాటు ఆ జట్టుకు ప్రధాన బౌలర్‌గా ఉండి, రెండుసార్లు 'పర్పుల్ క్యాప్' (అత్యధిక వికెట్లు తీసిన బౌలర్) గెలుచుకున్న ఏకైక భారతీయ బౌలర్‌గా నిలిచారు. 2026 మెగా వేలంలో ఆర్‌సీబీ ఆయనను సొంతం చేసుకోగా, కొత్త జట్టులో కూడా తన విలువేంటో భువీ నిరూపించుకున్నారు. ఈ అద్భుత ఘనతపై క్రికెట్ దిగ్గజాలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆర్‌సీబీ కెప్టెన్ మాట్లాడుతూ, "భువీ ఒక లెజెండ్. ఆయన అనుభవం జట్టుకు ఎంతో ప్లస్ అవుతుంది. 200 వికెట్లు తీయడం సామాన్యమైన విషయం కాదు, అది కూడా ఒక పేసర్‌గా చిన్నస్వామి వంటి స్టేడియాల్లో ఆడటం గర్వకారణం" అని కొనియాడారు. సోషల్ మీడియాలో కూడా 'భువీ 200' అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. 36 ఏళ్ల వయస్సులో కూడా భువనేశ్వర్ కుమార్ తన ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూ యువ బౌలర్లకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన స్వింగ్ బౌలింగ్ ఇంకా చెక్కుచెదరలేదని ఈ రికార్డు నిరూపిస్తోంది. రాబోయే మ్యాచ్‌లలో ఆయన మరిన్ని వికెట్లు పడగొట్టి తన రికార్డును మరింత పటిష్టం చేసుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# సంజూ రాకతో సీఎస్‌కేకి శని పట్టుకుందా..?



ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి ఏమీ బాగోలేదు. వరుసగా మూడు మ్యాచుల్లో ఓడిపోయి పాయింట్ల పట్టికలో అట్టడుగున పడిపోయింది. అయితే, ఈ ఓటముల కంటే ఇప్పుడు సీఎస్‌కే అభిమానులను ఎక్కువగా బాధిస్తున్న విషయం.. స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్ ఫామ్. రాజస్థాన్ రాయల్స్ నుంచి భారీ అంచనాల మధ్య ట్రేడింగ్ ద్వారా చెన్నైలోకి అడుగుపెట్టిన సంజూ, వరుసగా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితం కావడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఓ రేంజ్‌లో ఫైర్ అవుతున్నారు. మొన్నటి టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ విజేతగా నిలవడంలో సంజూ శాంసన్ కీలక పాత్ర పోషించాడు. ప్రపంచ స్థాయి బౌలర్లను తన బ్యాటింగ్‌తో భయపెట్టిన సంజూ, ఇప్పుడు ఐపీఎల్‌లో మాత్రం చేతులెత్తేస్తున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన మొదటి మూడు మ్యాచుల్లో అతను చేసిన స్కోర్లు వరుసగా 6, 7, 9. అంటే మొత్తం మీద మూడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 22 పరుగులు మాత్రమే చేశాడు. వరల్డ్ కప్ గెలిచిన ఊపులో ఐపీఎల్‌ను ఊపేస్తాడని భావించిన అభిమానులకు సంజూ ఆటతీరు తీవ్ర నిరాశను కలిగిస్తోంది. సంజూ కేవలం పరుగులు చేయకపోవడమే కాదు, మైదానంలో అతని ప్రవర్తన కూడా చర్చనీయాంశంగా మారింది. చెన్నై జెర్సీలో సంజూ అస్సలు సంతోషంగా కనిపించడం లేదని, ఏదో అయిష్టంగా ఆడుతున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాజస్థాన్ రాయల్స్ మాజీ కెప్టెన్‌గా సంజూలో ఉన్న ఆ కసి, ఆకలి ఇప్పుడు చెన్నైలో కనిపించడం లేదని ఫ్యాన్స్ అంటున్నారు. ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో కూడా సంజూ త్వరగా అవుట్ కావడంతో సోషల్ మీడియాలో స్టెప్ అసైడ్ సంజూ(సంజూ తప్పుకో) అనే హ్యాష్‌ట్యాగ్ వైరల్‌గా మారింది. ఒక చెన్నై అభిమాని ఎక్స్‌లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది.


# గాయపడ్డ సింహం.. ఓ మంచి పాత్రలో కనిపిస్తా

## నటుడు జెడి చక్రవర్తి



కమల్ హాసన్ చేసినన్ని పాత్రలు సినీ చరిత్రలోనే ఎవరూ చేసి ఉండరని నటుడు జేడీ చక్రవర్తి అన్నారు. తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రలో కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గాయపడ్డ సింహం' మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో జేడీ చక్రవర్తి కీలకపాత్రలో నటించారు. ఈ సినిమా ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ తన పాత్ర గురించి చెప్పారు. 'నటులందరికీ కమల్ హాసన్ నటనే ఒక బెంచ్‌మార్క్. ఆయన చేసినన్ని పాత్రలు ప్రపంచ సినీ చరిత్రలో ఎవరూ ఇప్పటివరకూ చేయలేదు. ఇకపై కూడా ఆయన్ని బీట్ చేయడం కష్టమే. ఒక నటుడిగా నేను ఆయనకు ఏ విషయంలోనూ సరితూగను. ఆయనకు రాని అదృష్టం నాకు ఈ సినిమా రూపంలో దక్కింది. ఇందులో నాది అంత గొప్ప పాత్ర. చాలా వేరియేషన్స్ ఉంటాయి. ఇప్పటివరకూ కమల్ హాసన్ కూడా చేయని పాత్ర ఇది. కెరీర్‌లో చాలామందికి జయాపజయాలు ఉండొచ్చు. కానీ, ప్రతిఒక్కరికీ కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర ఒకటి ఉంటుంది. నాకు 'మనీ', 'అనగనగా ఒక రోజు' చిత్రాలు ఎప్పటికీ ప్రత్యేకమే. మళ్లీ చాలా ఏళ్ల తర్వాత ఆ సినిమాల్లో పోషించిన లాంటి పాత్ర వచ్చింది' అని జేడీ చక్రవర్తి చెప్పారు. 'గాయపడ్డ సింహం'లో ఎంతోమంది దర్శకులు నటించారని ఇది దర్శకుల చిత్రమని ఆయన అన్నారు.

# 15 ఏళ్లకే ఆ నరకం చూశాను : డీప్‌ఫేక్ ఫొటోలపై జాన్వీ కపూర్



టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతున్న నటి జాన్వీ కపూర్, తన టీనేజ్ రోజుల్లో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని పంచుకుంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన జాన్వీ, టెక్నాలజీ దుర్వినియోగం వల్ల తాను ఎదుర్కొన్న మానసిక వేదనను బయటపెట్టింది.

స్కూల్ రోజుల్లో జాన్వీకి కేవలం 15 ఏళ్లు ఉన్నప్పుడు, ఆమె ఫొటోను సాంకేతికతతో అసభ్యకరంగా మార్చి ఒక అశ్లీల వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. తన స్నేహితురాలు ఆ ఫొటోను చూపించే వరకు తనకు విషయం తెలియదని, అది చూసి ఏం చేయాలో పాలుపోక ఎంతో ఏడ్చానని ఆమె ఎమోషనల్ అయింది. సోషల్ మీడియాలో నైతికత ఉండదని ఆ చిన్న వయసులోనే తనకు అర్థమైందని, భవిష్యత్తులో ఇలాంటివి ఎదుర్కోవడానికి అప్పుడే మానసిక ధైర్యాన్ని పెంచుకున్నానని తెలిపింది.

ఇప్పుడు తనపై వచ్చే నెగటివ్ కామెంట్లను లేదా మార్ఫింగ్ ఫోటోలను పెద్దగా పట్టించుకోనని జాన్వీ స్పష్టం చేసింది. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ ఇలాంటి సవాళ్లు తప్పవని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవడమే మార్గమని ఆమె యువతకు సూచించింది. కెరీర్ విషయానికి వస్తే... 'దేవర' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన జాన్వీ, ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. వీటితో పాటు మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులతో ఆమె బిజీగా ఉంది.

# వారాణాసిలో మరో బాలీవుడ్ నటి ?

మహేష్ బాబు హీరోగా రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న అడ్వెంచర్ ఎపిక్ 'వారణాసి'. ఈ చిత్రాన్ని రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తుండగా, ఆర్. మాధవన్ కూడా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీ పై రోజుకో ఆసక్తికర వార్త బయటకు వస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో వేసిన భారీ వారణాసి సెట్‌లో మహేష్ బాబు (రుద్ర), ప్రియాంక చోప్రా (మందాకిని)లపై కీలక సన్నివేశాలను రాజమౌళి చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ ముగియగానే ఒక గ్రాండ్ సాంగ్ షూటింగ్ జరగనుందని, అందులో మహేష్ బాబు సరసన నటించేందుకు మరో బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌ను చిత్రబృందం సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రియాంక చోప్రా తన పాత్ర కోసం ఒక అదిరిపోయే డ్యాన్స్ నెంబర్ ఉండాలని కోరగా, ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ఇక హాలీవుడ్ స్థాయి విజువల్స్ కోసం అంటార్కిటికా వంటి లొకేషన్లలో కూడా షూటింగ్ జరిపిన జక్కన్న, ఈ స్పెషల్ సాంగ్‌ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దబోతున్నారట. ఏప్రిల్ 7, 2027న ఉగాది కానుకగా విడుదల కాబోతున్న ఈ చిత్రం, భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.







# రాకాసకు మంచి ఓపెనింగ్స్

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. తాజాగా ఆమె నిర్మించిన 'రాకాస' సినిమా విడుదలైన తొలి రోజునుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తోంది. 'రాకాస' చిత్రాన్ని ఓటీటీ సిరీస్‌లతో గుర్తింపు తెచ్చుకున్న మానస శర్మ తెరకెక్కించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్ హీరోగా నటించగా, నయన్ సారిక హీరోయిన్‌గా మెప్పించారు. హారర్, కామెడీ, ఫాంటసీ మేళవింపుతో రూపొందిన ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, గెటప్ శ్రీను, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి కీలక పాత్రల్లో నటించారు. ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదలైన 'రాకాస' సినిమా, గ్లింప్స్, టీజర్, ట్రైలర్‌తో ముందుగానే మంచి అంచనాలు ఏర్పరచుకుంది. విడుదలైన తర్వాత ఆ అంచనాలను మించి ప్రేక్షకులను అలరించడంతో తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఓవర్సీస్‌లో కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'రాకాస' సినిమా కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.10.30 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. శుక్ర, శనివారాల్లో వచ్చిన రెస్పాన్స్ ఆదివారం మరింత పెరగడంతో వసూళ్లు వేగంగా పెరుగుతున్నాయి. ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా, విడుదలైన తొలి 24 గంటల్లోనే 60 వేలకుపైగా టికెట్స్ అమ్ముడవడం విశేషం. డిఫరెంట్ ప్రమోషనల్ స్ట్రాటజీ కూడా సినిమాకు ప్లస్ అయిందని ట్రేడ్ సర్కిల్స్ అభిప్రాయపడుతున్నాయి.ఇప్పటికే నిర్మాతగా 'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న నిహారిక, 'రాకాస'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నట్లు కనిపిస్తోంది. జీ స్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించిన తీరు ప్రశంసలు అందుకుంటోంది. సంగీత్ శోభన్ కామెడీ టైమింగ్, నయన్ సారిక గ్లామర్, సపోర్టింగ్ క్యాస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ కలిసి సినిమాకు మంచి ప్లస్ అయ్యాయి. ముఖ్యంగా హారర్ కామెడీ జానర్‌ను కొత్తగా ప్రెజెంట్ చేయడంపై ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. 'రాకాస' సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి జోరు చూపిస్తూ, నిహారిక కొణిదెలను విజయవంతమైన నిర్మాతగా మరోసారి నిలబెడుతోంది.

# అనిల్ రావిపూడికి దిల్ రాజు బంపర్ ఆఫర్!


తన తదుపరి మల్టీస్టారర్ సినిమా హీరోయిన్ ఎంపికపై వస్తున్న ఊహాగానాలకు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరదించారు. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ హీరోలుగా తాను తెరకెక్కిస్తున్న చిత్రంలో కృతిశెట్టిని ఓ కథానాయికగా తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో కొన్ని రోజులుగా మీడియాలో వస్తున్న కథనాలకు స్పష్టత లభించినట్లయింది.

ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి జంటగా విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ, అనిల్ రావిపూడిలో మంచి నటుడు ఉన్నాడని, అవకాశం వస్తే తానే హీరోగా పరిచయం చేస్తానని అన్నారు.దిల్ రాజు ఆఫర్‌పై అనిల్ రావిపూడి స్పందిస్తూ.. "దిల్ రాజు గారి ఆఫర్ బాగుంది. కానీ, ఇప్పట్లో నటించే ఆలోచన లేదు. ఆయన నిర్మాతగా ప్రదీప్ హీరోగా సినిమా తీస్తే నేను డైరెక్ట్ చేస్తాను" అని చమత్కరించారు. ఇదే వేదికపై తన కొత్త సినిమా హీరోయిన్‌పై స్పష్టత ఇచ్చారు. "మా సినిమాలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే చాలా రూమర్లు వచ్చాయి. వాటన్నింటికీ ఇప్పుడు చెక్ పెడుతున్నా" అని తెలిపారు.'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' హీరో ప్రదీప్ రంగనాథన్‌ను అనిల్ రావిపూడి ప్రశంసించారు. ప్రదీప్ హీరోలా కాకుండా మనలో ఒకడిలా ఉంటాడని, అందుకే ప్రేక్షకులు ఆయనను అంతగా ఆదరిస్తున్నారని కొనియాడారు. కాగా, 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రం ఏప్రిల్ 10న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.





# పెద్ది డిజిటల్ హక్కుల కోసం నెట్‌ఫ్లిక్స్ పోటీ




రిలీజ్‌కు ముందే టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టిస్తుంది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ అంచనాలను మరింత పెంచేలా ఓటీటీ హక్కుల విషయంలో భారీ డీల్ కుదిరినట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'పెద్ది' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం ఏకంగా రూ.130 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. తెలుగుతో పాటు ఇతర భాషల హక్కులు కలిపి ఈ డీల్ కుదిరిందని చెబుతున్నారు. ఒక తెలుగు సినిమా కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే ఇంత భారీ మొత్తాన్ని రాబట్టడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది.ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే, సినిమా థియేటర్లలో సాధించే విజయాన్ని బట్టి అదనంగా రూ.20 కోట్ల బోనస్ ఇవ్వాలని కూడా నెట్‌ఫ్లిక్స్ ప్రతిపాదించిందట. అంటే 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిస్తే, మొత్తం డిజిటల్ డీల్ విలువ రూ.150 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది రామ్ చరణ్‌కు ఉన్న గ్లోబల్ మార్కెట్ క్రేజ్‌ను మరోసారి నిరూపిస్తోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఈ కాంబినేషన్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుని, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్ చరణ్ 'పెద్ది పహిల్వాన్'గా, అలాగే క్రికెటర్‌గా రెండు భిన్నమైన షేడ్స్‌లో కనిపించబోతున్నాడు. నటన, బాడీ లాంగ్వేజ్ పరంగా ఇది ఆయన కెరీర్‌లో మరో కొత్త ఛాలెంజ్‌గా భావిస్తున్నారు అభిమానులు. ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, థియేటర్లలో విడుదలైన నాలుగు వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com